నమ్మలేని నిజాలు

దొంగల రాజ్యం
బుద్ధిమంతులవేట
వలసబాట.

పట్నం ఆక్టోపస్
చేపల ఎదురీత
మోహపు చెర.

పల్లెల బాట
ఆరోగ్యాల పూతోట
మార్పు సహజం.

దారిదీపాలు
తిమిరంతో సమరం
తుపాను గాలి

కుర్చీల ఆట
ఓటర్ల దప్పుమోత
విన్నర్ ఒక్కడే

- రేడియమ్
సెల్: 9291527757



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

ప్రకృతి వికృత విలయానికి
మరు భూమిని తలపించెను !
తుర్కియే, సిరియాను చూసి
ఈ భూమియె విలపించెను !

రాక్షస కంపన ధాటికి
రెండు దేశాలు విలవిల !
కన్నీరు మున్నీరుగా
ఉప్పొంగి పారె జలజల !

శ్రీనిజాలు

- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245



హైదరాబాద్ గురువారం 9-2-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 141 పేజీలు:6 వెల: రూ.1/-


## గురుకులాల్లో సీట్ల కోసం అధికంగా పోటీ: మంత్రి సబితా రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8:కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలనేది సీఎం కేసీఆర్ తాపత్రయమని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురుకులాల్లో సీట్ల కోసం పోటీ పడుతున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 12 వందలకుపైగా గురుకులాలను ఇంటర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసుకున్నామని తెలిపారు. శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సబిత సమాధానమిచ్చారు.

జూనియర్ కాలేజీల్లో ఉండే విద్యార్థుల సంఖ్యను బట్టి డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. నిజామాబాద్ జిల్లాలో 6 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఉండగా 7 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఎన్ని కాలేజీలు అవసరమున్నాయో నివేదికలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే 56 మహిళా డిగ్రీ కాలేజీలను ఏర్పాటుచేసుకున్నామన్నారు.

## వనపర్తి జిల్లాలో వేరుశనగ పరిశోధనా కేంద్రం: మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8:నకిలీ విత్తనాలు అమ్మినట్లు తేలితే పీడీ యాక్ట్ నమోదుచేస్తున్నామని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. నకిలీ విత్తనాలపై స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. మండలిలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నిరంజన్ రెడ్డి సమాధానమిచ్చారు. ఆయిల్‌పామ్ సాగుకు తెలంగాణ నేలలు అనువుగా ఉంటాయని చెప్పారు. అయితే ఆయిల్‌పామ్ విత్తనం మొలకెత్తడానికి చాలా సమయం పడుతుందన్నారు. దీంతో ఆ విత్తనాల కోసం అనేక దేశాల నుంచి డిమాండ్ ఉందని తెలిపారు. విత్తనాల కోసం ఎవరు అప్లయ్ చేసుకున్నా సబ్సిడీలు ఇస్తున్నామని చెప్పారు.

నర్సరీల క్వాలిటీని హార్టికల్చర్ శాఖ ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుందని మంత్రి అన్నారు. నూనె ఉత్పత్తిలో వేరుశనగలది కీలకపాత్ర అని తెలిపారు. ఉమ్మడి పాలమూరులో పండే శనగలు నాణ్యమైనవని ఇక్రిశాట్ వాళ్లే చెప్పారని గుర్తుచేశారు. వేరుశనగ పరిశోధనా కేంద్రాన్ని వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు.

## పీసీసీ అధ్యక్షుడిపై పీడీ యాక్ట్ పెట్టాలి : టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8: పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, గండ్ర వెంకట రమణా రెడ్డి మండిపడ్డారు. ప్రగతి భవన్ ను పేల్చాలన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శాసనసభ మీడియా పాయింట్‌లో సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను సీఎల్పీ నేత భట్టి, జానారెడ్డి సమర్థిస్తారా? అని ప్రశ్నించారు.ప్రగతి భవన్‌ను పేల్చాలన్న రేవంత్‌పై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టాలని, ఈ వ్యాఖ్యలపై డీజీపీకి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.

మహాత్మా గాంధీ మూల సిద్ధాంతాలను కాంగ్రెస్ పార్టీ మర్చిపోయిందా? అని దుయ్యబట్టారు. ఛత్తీస్‌గఢ్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అక్కడ ప్రభుత్వ ఆఫీస్ ని పేల్చాలని డిమాండ్ చేస్తారా?అని నిలదీశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి క్రిమినల్ మాదిరిగా మాట్లాడుతున్నారని ఆరోపించారు.రాహుల్ గాంధీ జోడో యాత్ర చేస్తే ,రేవంత్ తోడో యాత్ర అంటున్నారని విమర్శించారు.

ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో పీసీసీ అధ్యక్షుడు సంఘ విద్రోహ శక్తులా మాట్లాడుతున్నారని ఆరోపించారు. మావోయిస్టులను రేవంత్ రెడ్డి సమర్థిస్తున్నారా ?మావోయిస్టుల పై కాంగ్రెస్ స్టాండ్ ఏమిటి ? విధ్వంసమే విధానం అని చెబుతారా ?పేల్చేయడం?కుల్చేయడం అసాంఘిక శక్తుల మాట్లాడే మాటలని పేర్కొన్నారు.

## ఒంటరి మహిళలకూ పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.. మండలిలో మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, ఫిబ్రవరి 8: ఒంటరి మహిళలకు కూడా పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కేవలం ఆసరా పింఛన్ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.971 కోట్లు ఖర్చు చేస్తున్నదని చెప్పారు. సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి ఆసరా పింఛన్లు ఇస్తున్నారని చెప్పారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఎర్రబెల్లి సమాధానం ఇచ్చారు.

ఆసరా పెన్షన్ వయస్సు తగ్గించిన తర్వాత లబ్దిదారుల సంఖ్య 44,12,882కు చేరిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.200 మాత్రమే పెన్షన్ అందిస్తున్నదని, అదికూడా 6 లక్షల 66 వేల మందికేనని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం 44 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నదని వెల్లడించారు. సీఎం కేసీఆర్ మనసున్న మారాజు కాబట్టే.. జనం మనసెరిగి ఆసరా పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు.







కం॥ విభవము గలిగిన మహిళగ
సభికుల రంజింప జేయుచ కేతని నటిగా
శుభ లక్ష్మిగా వెల్గుచు
నభవుడు పంపించె భువికి "అమృతా సింగ్"నె !!

( ఫిబ్రవరి 9 నటి అమృతాసింగ్ పుట్టిన రోజు...)

-రాధశ్రీ
సెల్:9494481210




## నివాస ప్రాంతాల మధ్య ఉన్న గోదాములను తరలిస్తాం: మంత్రి తలసాని



హైదరాబాద్, ఫిబ్రవరి 8:నగరంలో జనావాసాల మధ్య ఉన్న గోదాములను తరలిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గోదాముల్లో ప్రమాదకర రసాయనాలు ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సికింద్రాబాద్‌లోని మినిస్టర్‌లో ఇటీవల అగ్నిప్రమాదం జరిగిన డెక్కన్ మాల్ కూల్చివేత ప్రాంతాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా మరో రెండు రోజుల్లో భవనం కూల్చివేత పనులు పూర్తవుతాయని చెప్పారు. డెక్కన్ మాల్ పరిసరాల్లోని ఇండ్లకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భవనం కూల్చివేశామన్నారు.

ఈ సందర్భంగా అగ్నిప్రమాదం వల్ల దెబ్బతిన్న నివాసాలకు మరమ్మతులు చేంచాలని స్థానికులు మంత్రి కోరారు. దీంతో నెల రోజుల్లో మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు.

## ఎస్సీ బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపిన దళితబంధు: ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 8:సమైక్య పాలనలో తెలంగాణలో ప్రణాళికాబద్ధంగా విధ్వంసం జరిగిందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. 2014కు ముందు తెలంగాణ దుర్భరమైన పరిస్థితుల్లో ఉండేదని చెప్పారు. ఎనిమిదిన్నరేండ్లలో రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అద్భుతంగా అభివృద్ధి చేశారన్నారు. సంక్షేమ రంగాల్లో దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపారని వెల్లడించారు. కరోనా సంక్షోభంలోనూ తెలంగాణ ప్రగతి రథం ఆగలేదని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనా దక్షతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. శాసనసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఎమ్మెల్యే పద్మాదేవందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతుబంధు పథకం గతంలో ఏ ప్రభుత్వం చేయని గొప్ప ఆలోచన అని చెప్పారు. అన్నదాతల పట్ల సీఎం కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు రైతుబంధు నిదర్శనమన్నారు. ఇంటింటికీ నల్లా ద్వారా మంచినీళ్లు ఇవ్వకుంటే ఓట్లే అడగనన్న దమ్మున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దళితబంధుతో ఎస్సీ బిడ్డల జీవితాల్లో వెలుగులు నిండాయని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని చెరువులు, జలాశయాలు మత్స్య సంపదతో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. సర్కారు స్కూళ్లను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. కంటివెలుగు అద్భుతమైన కార్యక్రమమని, మొదటి విడుత కంటివెలుగు మంచి ఫలితాలనిచ్చిందని తెలిపారు.

రాష్ట్రానికి మెడికల్ కాలేజీలు ఇవ్వనందుకు కేంద్రం సిగ్గుపడాలని విమర్శించారు. కేంద్రం సహకరించకున్నా సీఎం కేసీఆర్ జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతితో గ్రామీణ, పట్టణ ప్రాంతాల ముఖచిత్రాలు మారిపోయాయని చెప్పారు. పల్లెప్రగతికి అవార్డులిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి.. నిధులివ్వడానికి చేతులు మాత్రం రావని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఐటీ రంగం ద్వితీయశ్రేణి నగరాలకు కూడా విస్తరిస్తోందంటే ఆ ఘనత కేసీఆర్ సర్కారుదేనని చెప్పారు. ఆర్అండ్‌బీ శాఖలో హౌసింగ్ శాఖను విలీనం చేయడం హర్షనీయమన్నారు.

## ఫార్మా పరిశ్రమలో అగ్ని ప్రమాదం- ఎగిసిపడిన మంటలు..

**-కాజిపల్లి పారిశ్రామికవాడలో ఘటన**
**ఫైర్ ఇంజన్ల సాయంతో అదుపులోకి మంటలు**
**ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు- ఆస్పత్రికి తరలింపు**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కాజిపల్లి పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. లీ ఫార్మా పరిశ్రమలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతోపాటు దట్టమైన పొగలు వ్యాపించాయి. ఫార్మా కంపెనీల్లో పెద్ద ఎత్తు కెమికల్స్ నిలువ ఉండడంతో మంటల దాటికి కెమికల్స్ డ్రమ్స్ పేలిపోతున్నాయి. అకస్మాత్తు పరిణామంతో పరిశ్రమలో పని చేసే కార్మికులు భయంతో బయటకు పరుగులు తీశారు. ఇద్దరు కార్మికులకు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పై పరిశ్రమ యజమాన్యం పోలీసులకు సమాచారం అందించారు. నాలుగు ఫైరింజన్లు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. కాగా ఘటనకు సంబంధించి సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## రాష్ట్ర బడ్జెట్‌ను హర్షిస్తూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 1: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం కల్పించే విధంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తూ సిరిసిల్లా టెక్స్‌టైల్‌పార్క్ కమాన్ ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ యూత్ జిల్లా నాయకుడు సిలివేరి చిరంజీవి నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రైతు బంధు, రైతు బీమా కు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, సాగు, తాగుకు, బీసీలకు గతంలో మున్నెన్నడు లేనివిధంగా నిధులు కేటాయించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధి హామీకి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గిస్తే రాష్ట్ర ప్రభుత్వం నిధులు పెంచి ఉపాధి కూలీలకు భరోసానిచ్చిందని ఆయన అన్నారు.దళితుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా దళిత బంధు ప్రవేశపెట్టారని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దొంతినేని చందర్రావు కొక్కిరాల ఆగం రావు, పన్యాల శ్రీనివాస్ రెడ్డి, ఇమ్మనేని అమర్ రావు, చెన్నమనేని రాజేశ్వర రావు, గుంటి మహేశ్, శ్రీనివాస్, గుగ్గిళ్ల కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఆవరణలో కంటి వెలుగు ప్రారంభించి.. టెస్ట్ చేయించుకున్న స్పీకర్ పోచారం



హైదరాబాద్, ఫిబ్రవరి 8:ఎం ఐ ఎం శాసన సభ్యులు అక్బరుద్దీన్, పాషా ఖాద్రి,ముంతాజ్ ఖాన్ లను అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటివెలుగు స్టాల్ ల వద్దకు స్వయంగా తీసుకువచ్చి ఎమ్మెల్యేలకు పరీక్షలు చేయించారు ఆర్థిక,వైద్యారోగ్యా శాఖ మంత్రి హరీష్ రావు. ఈ సందర్భంగా కంటివెలుగు ప్రాముఖ్యతను వివరించారు మంత్రి. కంటి వెలుగు కార్యక్రమం అద్భుతంగా ఉందన్నారు ఎం ఐ ఎం శాసన సభ్యులు.శాసన సభ ఆవరణలో కంటి వెలుగు కార్యక్రమంను ఏర్పాటు చేసినందుకు సీఎం కేసీఆర్ ను, మంత్రి హరీష్ రావు, ప్రభుత్వం అభినందించారు ఎం ఐ ఎం ఎమ్మెల్యేలు.కాగా అసెంబ్లీ ఆవరలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి..ఈ కార్యక్రమంలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, శాసనసభ వ్యవహారాలమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మారివేందర్, సుదర్శన్ రెడ్డి, వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. కంటివెలుగు టెస్టులు చేయించుకున్నారు స్పీకర్, చైర్మన్, మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకరరావు. అసెంబ్లీలో ఆవరణంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు టెస్టింగ్ సెంటర్ లో ప్రజాప్రతినిధులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

కంటి వెలుగు దేశంలోనే గొప్ప పథకమని అన్నారు. కంటి వెలుగు వల్ల పేదలకు ఎంతో ఉపయోగకరమన్నారు.ఇతర రాష్ట్రాల వాళ్ళు దీన్ని ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. ప్రజాప్రతినిధులందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## మహా శివరాత్రి జాతరను ఘనంగా నిర్వహించాలి : ఎమ్మెల్యే జీఎంఆర్



మెదక్, ఫిబ్రవరి 8: (నేటినిజం ప్రతినిధి): మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ప్రముఖ శైవ క్షేత్రమైన బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం జాతర మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జాతర ఏర్పాట్లపై బుధవారం ఆలయ ఆవరణలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పురాతన శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మహాశివరాత్రి జాతర మహోత్సవాల విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. 16వ తేదీ లోపు అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు, చలువ పందిళ్ళు, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 24 గంటల పాటు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. గత సంవత్సరం ఐదు లక్షల మంది భక్తులు జాతర ఉత్సవాలకు హాజర య్యారని, ఈసారి మరింత భక్తుల సంఖ్య పెరగవచ్చని అన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులతో పాటు దాతలు ముందుకు లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ తులసి రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, ఆలయ ఈవో శశిధర్, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతో వృద్ధుల సంరక్షణ

వృద్ధులపై వేదింపులు ప్రపంచ వ్యాప్త సమస్య. అభివృద్ధి చెందిన అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వృద్ధుల అనాదరణ వారిపై వేదింపులు వారిపై జరుగుతున్న పలురకాల హింస జటిల సామాజిక సమస్యగా పరిణమించడం శోచనీయం.

వరల్డ్ ఎల్డర్ అబ్యూస్ అవేర్నెస్ డేలేదా చిఇంంఆ అనేది వృద్ధుల దుర్వినియోగ నివారణ మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా జూన్15 తేదీ ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల దుర్వినియోగ అవగాహన దినోత్సవం నిర్వహిస్తారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తన66/127 తీర్మానం ద్వారా జూన్15 నువృద్ధులపై జరిగే వేదింపులుఖండిస్తూసభ్య దేశాలప్రభుత్వాలు వృద్ధులసంక్షేమం సంరక్షణ కొరకు

సమగ్రమైన చట్టాలుతగు కార్యాచరణకైచర్యలు చేపట్టాలని సూచిం చింది.

ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ అవగాహన గురించి సదస్సులు సమావేశాలు నిర్వహించాలని సూచించింది.

వృద్ధులపై వేధింపులు ప్రతి, సమాజములోసామాజిక సమస్యగా పరిణమించింది . ప్రభుత్వాలు అవలం బిస్తున్న ఉదాసీనత వల్ల వృద్ధుల సమ స్యను సామాజిక సంక్షేమం కోణంలో ఆలోచించక పోవడం శోచనీయం.

### కుటుంబ పరువు

వృద్ధులు కుటుంబ సభ్యుల పరువు పోతుందనే భావముతో తమపై జరిగిన వేదింపులు బయటకు చెప్పలేక పోతున్నారు. మీడియా ప్రసార సాధనాలు వృద్ధుల సమస్యలను పరిష్కారాల దిశగా ఆశించిన మేరకు కృషి చేయడం లేదు.

పెద్దల దుర్వినియోగం వివిధ రూపాలలో వుంది సామాజిక,ఆర్థిక, ఆరోగ్య నిర్లక్ష్యం వృద్ధులకు ఆహారం ఔషధాలు భద్రతలేక పోవడం పరిశుభ్రత సహాయం సకాలంలో లభించకపోవడం. వైద్య 'ఆరోగ్య చికిత్స లాంటి ప్రాథమిక అవసరాలు వారికి అందుబాటులో లేక పోవడం మున్నగుసమస్యలు ఎదుర్కొంటున్నారు. వృద్ధుల దుర్వినియోగం రోజు ప్రపంచ వ్యాప్తంగావృద్ధులు ఎదుర్కొంటున్న ఆర్థిక' ఆరోగ్య సామాజిక 'సాంస్కృతిక సమస్యలను గుర్తించడం వృద్ధుల మీద జరుగుతున్న హింస నివారణ మీద చర్చలు సమావేశాలు నిర్వహించబడుతాయి.ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపుల్లో సంపద పంపిణీలో వృద్ధుల అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఉచిత వైద్య సేవలు రావాణా సౌకర్యం కల్పించాలి.

ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక పెద్దల దుర్వినియోగాన్ని మానవ హక్కుల సమస్యగా పెర్కోవడం గమనార్హం

### ప్రపంచములో వృద్ధుల సంఖ్య

2030 నాటికి ప్రపంచ వృద్ధుల జనాభా 1.4 బిలియన్స్ కు చేరుతుందని అంచనా వేయబడింది . జనాభాలో 4 నుండి 6 శాతం వృద్ధులు ఏదో ఒక రకమైన దుర్వినియోగానికి గురి అవుతున్నరని పలు సామాజిక ఆర్థిక ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి

### వృద్ధుల నిరాదరణ

కుటుంబసభ్యుల నిరాదరణ వేదింపులు నిర్లక్ష్యం వృద్ధులకు నిత్యకృత్యం కావటం సామాజిక లక్షణంగా దాపురించింది.

### వృద్ధుల్లో క్షమాగుణం

వేదింపులకు గురైన వృద్ధులు తరచుగా నేరస్థులను రక్షించమని వేడుకుంటారు. క్షమాగుణం వృద్ధుల్లో వుండటం వల్ల వారిపై జరిగిన వేదింపులు హింస మానసిక ఒత్తిడి మానసిక క్షోభ సమాజానికి తెలియడంలేదు.

వృద్ధుల దుర్వినియోగం వృద్ధులపై వేదింపులు జరిగినపుడు

పోలీసులకు లేదా స్థానిక దుర్వినియోగ నిరోధక సంస్థకు నివేదించాలి. వృద్ధులవేదింపులు నివారణకు కావలసిన సమాచారాన్ని అందించే. నేషనల్ సెంటర్ ఆన్ లా క ఎల్డర్స్ రైట్స్ "బజీలలఎ బజీలతినిణ బవనితినీతీబ ".లాంటి పోర్టర్లుఅందుబాటులో ఉన్నాయి.

వృద్ధుల వేదింపులకు సంబంధించిన వార్తలు సమాచారాన్ని మీడియా సోషల్ మీడియా ప్రచారం చెయ్యాలి

ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ సామాజిక భద్రత మంత్రిత్వశాఖ వివిధ స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థలు పౌరసమాజం వృద్ధులపై జరిగే వేదింపులను అరికట్టడానికి "కౌన్సెలింగ్ కేంద్రాలను" ఏర్పాటు చేయాలి. కుటుంబ సభ్యులకు వృద్ధుల ఆరోగ్యం సంరక్షణ చట్టాల మీద అవగాహన సదస్సులు సమావేశాలు నిర్వహించాలి.

వృద్ధుల సంపాదన ఆస్తిని వారసత్వంగా పొందే కుటుంబ సభ్యులు వృద్ధుల సంరక్షణవారి భద్రత బాగోగులు మీద శ్రద్ధ పెట్టాలి

వృద్ధుల సంరక్షణకుటుంబ సభ్యులు వృద్ధుల సంక్షేమ చట్టాల మీద అవగాహన పెంచుకోవాలి. పాఠశాల కళాశాల స్థాయిలో "వృద్ధుల సంరక్షణ మానవీయ విలువలు" పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి. వృద్ధుల సంరక్షణ పట్ల అవగాహన సమాజం (సమిష్టి బాధ్యత అని గుర్తించాలి) సామాజిక బాధ్యత గా గుర్తించాలి.

వృద్ధుల అనుభవాన్ని నైపుణ్యాన్ని మానవవనరుల అభివృద్ధి కి ఉపయోగించుకోవాలి. వృద్ధులు అంతరించిపోతున్న కుటుంబ విలువలు ఆత్మీయత అభిమానం అనురాగాలు భందాలు అనుబంధాల బలోపేతానికి సారథ్యం వహించాలి.

-నేదునూరి కనకయ్య
9440245771

నేటినిజం

# సాహితీ కెరటాలు

website: www.netinijam.com

2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 9-2-2023

## ఘంటారావం

అధర్మపరుడెంతటివాడైనా
ఎదిరించినవాడే మేరువు
దశకంఠుడైన రావణుడిని
ఢీకొట్టిన దిట్ట జటాయువు.

ధర్మం పాటించే ప్రభువు
ధరణికి మేరువు
గట్టును చేర్చే గురువు
ఘనతర సేతువు.

ముఖంలో ముడతలుంటే
ముసలితనం
మనసులో మడతలుంటే
మొసలితనం



-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

# సంపాదకీయానికి సరికొత్త రూపం



## "విశాలనయనం"

'విశాలక్షి' మాసపత్రికలో సంపాదకీయాన్ని కవిత్వంగా కొన్ని సంవత్సరాలుగా రాసి మెప్పిస్తున్న కవి, రచయిత, సంపాదకుడు ఈతకోట సుబ్బారావు. 'ఈతకోట' అంటేనే కవిత్వానికి పెట్టనికోటగా తన జ్ఞానాన్ని అక్షరీకరిస్తున్న నిత్యకవి, నిరాడంబర కవి. ఈయన భాషమీద పట్టున్న కవి. భావ సంపదకు కొదవలేని కవి. ప్రాపంచిక విషయ మూలాలు ఎరిగిన కవి. కవిత్వ శిల్ప చాతుర్యం తెలిసిన కవి. ఒక కవిగా అంతర్గతంగా నిరంతరం తనతో తాను యుద్ధం చేస్తూ, వాక్యాన్ని అస్పష్టత, పారదర్శకత కలిమిడిగా నూతనత్వాన్ని ఆరవోసే విధంగా కవిత్వమై ప్రవహిస్తున్న వాడు సుబ్బారావు. అసాధారణమైన, అపురూపమైన అజ్ఞాత ఆనందాన్ని వస్తువు నుండి పిండుకోవడం, వాక్యంగా వండడం ఎరిగిన ఇంద్రజాల మహేంద్ర జాలికుడు ఈతకోట. విలక్షణమైన ఈయన సాహిత్య నేర్పు విభ్రమాన్ని కలిగిస్తుంది. ఆ నేర్పుతోనే పచ్చి పదహారణాల సంపాదకీయ వచనాన్ని కవిత్వంగా మార్చగలుగుతున్నాడు. సంపాదకీయ ధర్మానికి ఏ లోటు రాకుండా జాగ్రత్త పడుతున్నాడు.

ఈ మధ్య 2022 డిసెంబరులో "విశాలనయనం" శీర్షికతో సంపాదకీయ కవిత్వం కవితాసంపుటిగా ప్రచురించారు. 13 సంవత్సరాల నుండి వెలువడుతున్న విశాలాక్షిలో రాసిన సంపాదకీయాలు కవితలుగా ఈ కవితా సంపుటిలో దర్శనమిస్తాయి. ఈతకోట వారు ఒక కవిగా, సంపాదకీయాలను కవిత్వంగా రాయడం విలక్షణైన చర్యగా పేర్కొనవచ్చును. ఈ కవితా సంపుటికి ఆంధ్రజ్యోతి ఎడిటర్ డా॥ కె. శ్రీనివాస్‌గారు ముందుమాట రాయడం బంగారానికి తావబ్బినట్లుగా వుంది. ఈ కవితా సంపుటిని కోసూరి రత్నం వ్యవస్థాపకుడు విశాలాక్షి పత్రిక వారికి అంకితమివ్వడం "మేధావితనాన్ని మెరియ పెట్టుకునే అవకాశం యిచ్చిన పెద్దకు కృతజ్ఞతా భావాన్ని చూపినట్టుగా వుంది.

ఇందులో మొత్తం 69 కవితలున్నాయి. అంటే 69 సంపాదకీయాలు కవిత్వంగా రూపుదిద్దుకున్నాయి.

కర్నూలు జిల్లాను తుంగభద్ర ముంచెత్తిన విషాదాన్ని విశాలాక్షిలో సంపాదకీయ కవిత్వంగా రాస్తూ

**"ఎంత కసాయి గుండె ఆకాశానిది**
**నీటి కత్తితో గొంతు కోసింది**
**... మనిషికి మట్టికి మధ్య బంధం తుంచేసి**
**మనసు ? మమతల్ని జలసమాధి"** చేసిందంటాడు. వర్షం భీభత్సాన్ని ఎత్తి చూపాడు కవి.

అనావృష్టిని ఎత్తి చూపుతూ **"నిరీక్షణ"** కవితలో

**"వర్షాన్ని స్వప్నిస్తున్నాను**
**వాస్తవంలో కురవని వానకోసం**
**కలల్లో అన్వేషిస్తున్నాను"** అంటూ వాన లేమి వలన రైతు పడే కష్టాల్ని చెప్తూ

**"గంజి నీళ్లతో ప్రాణం నింపుకుంటూ రైతన్న**
**కన్నీళ్లతో గ్రాసం లేని పశువులూ**
**కటిక కసాయ కబేళాలకు తరలిస్తున్నాడు"** అంటారు.

**"నిష్కృతి"** సంపాదకీయ కవిత్వంలో డా॥ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానాన్ని ఎత్తి చూపుతూ

**"చెప్పులు మెళ్లో వేసుకొని నడుస్తున్నాను**
**పదిమంది చూడాలని కాదు**
**పదుగురు మెచ్చాలని కాదు...**
**చౌరణిలోన విగ్రహం ముందు**
**మోకాళ్లపై వంగి క్షమాపణలను కోరాలని"** అంటూ డా॥ అంబేద్కరం గొప్పతనాన్ని ప్రస్తావిస్తూ

**"భారతజాతికి రక్షాకవచం**
**రాజ్యాంగ ధర్మాన్ని ప్రసాదించిన మేధావి"** అంటూ ఎత్తిచూపుతాడు కవి.

**"విరసంఏ50"** కవితలో అక్షరాల ధారబట్టి కవిత్వాన్ని ఆయుధం చేసే కవులు 'విరసం' వారు అంటే విరసం

**"కవి చేతి కలం**
**వంద ఆయుధాల కార్ఖానా**
అంటూ "కవి, మేధావి, విద్యార్థి, నటగాయక సంఘటన" ఒకే సరళరేఖపై నిలబడ్డ విధానాన్ని ఎత్తిచూపుతూ, గిరిజనులకు,గొంతిచ్చిన వైనం, కొండాకోనల్లోని అక్రమాల్ని చూస్తూ గిరిజనుల ఆత్మల్లో విప్లవం పురుడు పోసుకున్న తీరు, గిరుల్ని ఝరుల్ని కబ్జాచేయడం వలన అమాయక గిరిజనులు మాయక యోధులైన వైఖరిని ఎత్తిచూపుతాడు కవి. విరసం అమాయకుల్లో అగ్ని రాజేసిన సంఘంగా పేర్కొంటాడు కవి.

వర్షంరాక ఎంత ఆనందాన్ని ఈ లోకానికి యిస్తుందో చెప్తూ **"ఒక వర్షం .... అనేక దృశ్యాలు"** కవితలో

**"చినుకులు పడుతుంటే ఆకాశం**
**అన్నదానం చేస్తున్నట్లుంటుంది**
**వాన కళ్లాపి చల్లిన చెలక**
**తడిసిన రైతు దేహంలా మెరుస్తుంది**
**వాన నదికి కొత్త నడక నేర్పుతుంది"** అంటారు.

ప్రపంచంలో జరిగే దుర్మార్గాన్ని, దుష్ట చింతనను, దోపిడీని, దౌర్జన్యాన్ని, దగాకోరుతనాన్ని, హింసను వ్యతిరేకిస్తూ "ఇకపై సాగదు... " అనే కవితలో

**"ఎన్నాళ్లని చేతులు కట్టుకుందాం**
**ఎన్నాళ్ళని నోళ్ళు కుట్టుకుందాం**
**ఇంకెన్నాళ్లని సంకెళ్ళు కాళ్లకి చుట్టుకొని**
**గుండెకి గుదిబండ వేలాడదీస్తా"** అంటూ బాధితులకు బాధ్యతాయుతమైన శక్తినిచ్చే ప్రశ్నలు సంధిస్తాడు కవి. నేడు

**"సమస్త జనవాసాలు బంబాల ఖజానాలై పోతాయి**
**ఇంకెన్నాళ్ళు గరికె పోచలా పెరుగుదాం**
**రండి తాడులా పేనుకుందాం**
**మదమెక్కిన గజరాజుపై తిరగబడదాం"** అంటూ అక్షరాల గులకరాళ్ళు వొడిసెల్లో పోసి సంధించే పద్ధతి అవలోకించాలని అన్యాయాలకు ఎదురొడ్డి నిలిచే ధైర్యాన్ని కలిగిస్తాడు కవి.

గురజాడ గూర్చి **"సాహితీ సూరీడు"** కవితలో అద్భుతంగా ఆవిష్కరించాడు కవి.

**"నీవు కూర్చిన ముత్యాల్ని సరాలుగా పేర్చుకుంటున్నపుడే**
**పుత్తడిబొమ్మ పూర్ణమ్మ కంట నీరై ఒలికిపోయింది**
**.. చిల్లర డబ్బులు విసిరేసిన వార్ధక్యం**
**కన్నె పిల్లల్ని కొనుక్కుంటున్నపుడు**
**నీ పాళీ ద్విశూలమై దాడి చేసింది**
**ముగ్గావధానుల్ని సంగం గుంటలో పూడ్చి**
**కన్యాశుల్కాల్ని చీల్చి చెండాడింది...**
**దేశమంటే మట్టి కాదని**
**దేశమంటే మనుషులన్న**
**నిన్ను చూస్తూనే ఉన్నాం**
**సూర్యుణ్ణి చూసినట్లు"**

అంటూ గురజాడ అక్షరానికి ఈ నాటికీ సూర్యప్రకాశం ప్రభ అంటే వుందని అందుకే ఆయన అక్షరాలు వెలుగుదివ్వెలై తిమిరాన్ని తరిమే భావాల్ని ప్రసాదిస్తున్నాయని కవి వ్యక్తీకరించాడు.

**"శ్రీశ్రీ"** కవితలో
"శ్రీశ్రీ మనకికలేదన్న అబద్ధాన్ని బుద్ధి
వొప్పుకున్నంతగా ఆత్మ సమ్మతించడం లేదు
అంటూ ఆత్మాగతమైన కవిత్వం రాసిన శ్రీశ్రీని గుర్తు చేసుకుంటూ అటు తెలుగు కవులను ఇటు ఆంగ్ల కవులను ప్రస్తావిస్తూ రాశాడు. సంపాదకీయం **"శ్రీశ్రీ విశ్వసాహిత్యానికీ ఆంధ్ర సాహిత్యానికి వారధి లాంటి వాడని"** ప్రస్తావిస్తూ **"నిర్వీర్యమైన జాతి జీవన గరిమకు / కొత్త చుక్కానిగా అమరిన విద్వన్మణి, విద్యుత్ ఖని శ్రీశ్రీ"** అంటాడు. **"మరో ప్రపంచానికి రాళ్లెత్తిన మొదటి కూలీ శ్రీశ్రీ** అంటూ సంపాదకత్వాన్ని కవిత్వంగా వెలుగులీనించిన మొదటి సంపాదకుడు ఈతకోట సుబ్బారావు, అన్ని ప్రక్రియల్లో అలుపెరగని సాహితీవేత్తగా కవిత్వము, దీర్ఘకవిత, చరిత్ర, కథ, సంపాదకీయాల్ని సరికొత్త బాణీలో పలికించిన పలుకున్న కవి ఈతకోట.

**"విశాలనయనం"**లో సువిశాల భావ సంపదను పండించిన సంపాదకుడు ఈతకోట. అలతి అలతి పదాలతో లోతైన భావాల తో నిలకడగా నిష్ఠగా సంపాదకీయాలను కవిత్వంగా మలచిన మేధావి. సాహిత్య ఆంతర్యాన్ని సంపాదకీయం చెవిలో చెప్పి, వస్తు తత్త్వాన్ని వివేచించి వివరించిన ఆలోచనా కర్త, సృజనశీలి ఈతకోట సుబ్బారావు.

కవిత్వరూపు దాల్చిన ఈ సంపాదకీయాల్ని "విశాలనయనం" శీర్షికతో ప్రచురించిన కవితా సంపుటిని అందరు చదువదగినదిగా భావిస్తూ సంపాదకునిగా సరికొత్త మార్గంలో నడిచిన ఈతకోట వారిని అభినందిస్తున్నాను.

**ప్రతులకు:**
ఈతకోట సుబ్బారావు, 24/1697 2వ వీధి, రవీంద్రనగర్
నెల్లూరు-524 004
సెల్:9440529785



-కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి,
9948774243



సన్మాన గ్రహీత డా॥రమణాచారితో సారిపల్లి కొండలరావు, అశ్విని సుబ్బారావు భోగరాజుమూర్తి, మద్దాళి రఘురామ్

# డా॥ కె.వి. రమణాచారికి సత్కారం

మనిషిని శాంతి ప్రస్థానానికే ఆనందనిలయానికి చేరువగా తీసుకెళ్లే ఆధ్యాత్మిక సాధ్యం హరి కథా కాలక్షేపం అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా॥ కె.వి.రమణాచారి అన్నారు. వారం రోజులుగా కిన్నెర ఆర్ట్ థియేటర్స్ కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా॥ కె.వి.రమణాచారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రాంగణంలోని ఘంటసాల కళా వేదికపై నిర్వహిస్తున్న 'హరికథా మహోత్సవాలు' మంగళవారంతో ముగిశాయి. డి. లక్ష్మీమహేశ్ భాగవతారిణి శ్రీనివాస్ కళ్యాణం హరికథాగానం శ్రోతలకు మంత్రముగ్ధుల్ని చేసింది. అనంతరం సభలో రమణాచారి మాట్లాడుతూ హరికథలకు కావాల్సిన ప్రోత్సాహం అందుతుందనే ఆలోచనతోనే హరికథా మహోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. డా॥ అక్కినేని నాటక కళా పరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు, అశ్విని సంస్థల అధినేత అశ్విని సుబ్బారావు శ్రీ డెవలపర్స్ ఎండీ భోగరాజుమూర్తి, కిన్నెర కార్యదర్శి రఘురామ్‌లు రమణాచారిని సన్మానించారు.

# ఎండమావి బడ్జెట్ ?!

బీదలకు ఎండమావి బడ్జెట్ !
ఉపాధికి నిరాశగా బడ్జెట్ !

మేధావుల చప్పట్ల మధ్య బడ్జెట్ !
కంటి తుడుపుగా బడ్జెట్!

బడ్జెట్ బరువు బరువుగా మహా గ్రంథం !
చదివితే అర్థం కాసంత గంభీరం!

అర్థ శాస్త్రానికి అందక ఆకాశమంత దూరం !
గుడిసెలోకి చేరలేని కల్పనా చాతుర్యం!

పార్లమెంటులో కళకళలాడింది !
దేశమంతగా వెల వెలబోయింది!

అక్షరాల్లో సంతృప్తి !
అమలుకు వస్తే అసంతృప్తి !

పేదలకు అందని బుక్కలు !
ధనవంతులకు అందే ద్రాక్ష రసం !

కన్యాకుమారి నుండి కాశ్మీరం వరకూ పేదపేదగానే
అప్పుల భారత మాత పట్టు చీర ఎలా ధరిచగలదు

పేదలకందని బడ్జెట్ !
అందలం ఎక్కిన వారు అందుకునే బడ్జెట్ !

నిధులు ప్రతి రాష్ట్రానికి నదులుగా పారితే
కుబేర దేశంగా ప్రపంచ ఖ్యాతి !



- కందాళై రాఘవాచార్య
8790593638

# మానవత్వమే వికసించాలి

అక్కడేదో
అకస్మాత్తుగా ఆపదేదో
అదునుగాసిన శత్రువులా
మానవాళినంతా మింగేసింది.

కారణమెంటో
భూమాత తనపై వసించే
మనుషుల్నంతా అతలాకుతలంజేసి
చిటికెలో ఆయువునంతా కాటేసింది.

ఎన్నోయేళ్ళ కలల్ని
నిర్మించుకున్న ఆశయాల్ని
అభివృద్ధి కొమ్మల్ని ఏర్లమట్టం నరికేసింది
ఆశలన్నీ ఆవిరైపోయాయి
కలలసౌధాలన్ని కళ్ళముందే కూల్చేసింది.

శవాలగుట్టలక్కడ
ఛిద్రమైన శరీరాలక్కడ
ఆర్తనాదాలకు లెక్కలేదు
గుండేనిండా
దుఃఖసముద్రాలక్కడ
రక్తంతో తడిసిన ఇటుకలు
అదిప్పుడో శ్మశానవాటికైంది

ఎక్కడో కూలిన శిథిలాలకింద
బతకాలనే ఆశతో
చచ్చిన శవాల మధ్యలో
శ్వాసిస్తున్న మూలుగుతున్న
శబ్దమేదో కొట్టుమిట్టాడుతుంది.

ప్రకృతి ప్రకోపానికి
చావు సలాం కొట్టాల్సిందే
బతుకులన్నీ పేకమేడలే
దీనస్థితి ఆవరించింది
దిక్కులేక రెక్కలుతెగిన పక్షైంది జీవనం
ఆహాకారాలన్ని మిన్నంటాయి.

జరిగిందేదో జరిగిందక్కడ
టర్కీ నేడు ఇరకాటంలో కురుకుపోయింది
నేడు అయ్యోపాపమనడంకాదు
ఆపన్నహస్తమందించాల్సిన తరుణం
మనిషన్నవాడెక్కడున్నా



మానవత్వమై వికసించాలి
మనిషిని నిలబెట్టాల్సింది సాటిమనిషేగదా
(టర్కీలో భూకంపం సంభవించినందున)



-సి. శేఖర్(సియస్సార్),
9010480557.

# నీవు సల్లగుండాలె

(వచన కథా కావ్యం-6)

రాముడు దేవుడైనా
అతడు మనిషే కదా! క్షత్రియ కులంలో పుట్టిండు!
కృష్ణుడూ పాలమ్ముకునే వాళ్ళ పాలు తాగి పెరిగిండు...
భారతం రాసిన వ్యాసుడు
రామాయణం రాసిన వాల్మీకి
చండాలునికి దండం పెట్టిన శంకరుడు
లోక బాధలను తొలగించడానికి సన్యసించిన బుద్ధుడు...
వీళ్ళ కులాలను గురించి ఆలోచించని సమాజం
గీతలు గీసి,
పరిధులు ఏర్పరచి,
సంస్కృతి, సంస్కారం, సంప్రదాయం పేరుతో
మనుషులను ఎందుకు విడదీసింది?
ఆడవాళ్ళకు, మగవాళ్ళకు మధ్యన
ఆంక్షల గోడలెందుకు కట్టింది?
ఇది చరిత్ర పాఠమా? స్వార్థపరుల జంజాటమా??
ఆధునిక కాలానికి ఇది
మారిందనేది మాత్రం నిజం !
నగరం నగారా ధ్వనిలో ఈ తత్వం
చాలా మందికి వినిపించక పోవచ్చు



పల్లె ప్రశాంత వాతావరణంలో అందరికీ
వినిపిస్తుంది । కనిపిస్తుంది !
అందుకే
తరాల అంతరాల నరాల్లోనూ అది కొట్టుకుంటున్నది.
చదువుకున్న విజ్ఞత, సంపాదించే సమర్థతా
కులం అజ్ఞానం ముందు
తలవంచుతున్నది.
ఇది అదనుగా చేసుకొని
జెండాలు మనుషులను కొనుక్కుంటున్నాయి.
మతాలు మతలబులను వాడుకుంటున్నాయి
సిద్ధాంతాలు జీవితాలను శాసిస్తున్నాయి.
మనిషికి అండగా నిలబడి
మనిషితనాన్ని తలకెత్తుకోవలసిన సంస్థలు, వ్యవస్థలు
ఆదుకునే పేరుతో అగాథాలు సృష్టిస్తున్నాయి !
' సరయూ...!' అన్న తీయని పిలుపు
ఆమె ఆలోచనల సరస్సులో రాయి విసిరింది.
వాస్తవంలో కనులు తెరిచింది.
తాను విన్నది నిజమేనని
అత్తమ్మ తనమాటగా వివరించ బోయింది...
బస్తీలో చదువుకున్న తన దోస్తు...
పెద్దకులం... పేద కులాన్ని వెతుక్కుంటూ వచ్చింది!
ఆమె కాళ్ళు కదుపులో...
తడబాటు నుండి తేరుకోక ముందే
సుభద్ర జబర్దస్తీగా
గుండె తలుపులు తోసుకొని లోపలికొచ్చేసింది.
నోట మాట పెగలక ముందే
ప్రేమాలింగనంలో చుట్టేసుకున్నది.
అయ్యో ఇదెక్కడి అన్యాయమని
లోకం చూపుల చురకత్తులతో,
మాటల ఈటెలతో తనను చీల్చేయక ముందే
ఈ స్నేహితురాలిని తరిమేయాలి. అనుకున్నది....
కాని,సాధ్యం కాలేదు.
అనుకున్నవి అనుకున్నట్లు జరగక పోవడమే కదా
జీవితం !!
ఆమె ప్రేమ తన నోరు నొక్కేసిందో
ఆనందం ఆలోచనలను తొక్కేసిందో
అక్కడ చాలాసేపు మౌనం అధికారం చలాయించింది!
ఎక్కడి సుభద్ర ? ఎక్కడి సరయు?
చుట్టపు చూపుగా పలకరించడానికి రాలేదు!
పనిగట్టుకొని ప్రేమ పంచడానికే వచ్చింది
తన బిడ్డను ముద్దాడింది.
తను పెట్టిన పచ్చడి మెతుకులు అపురూపంగా తిన్నది
సరయూ ఇదంతా తన పుణ్యఫలమే అనుకున్నది.
వెళ్తూ వెళ్తూ పదివేలు తన చేతికిచ్చింది.
డబ్బు అప్పుడెంత అవసరమో ఆమెకు తెలుసు!
అంతకు మించిన నేస్తం ప్రేమకు
అది దిష్టి చుక్కలా అనిపించింది !
ససేమిరా వద్దంటే వద్దన్నది.
సుభద్ర గడుసుపిండం !
'సరే ! నా మేనకోడలికి ఇది నా కానుక '
అంటూ బిగుసుకున్న పసిదాని పిడికిలి సడలించి
తన పంతం నెగ్గించుకున్నది
ఈ దృశ్యాన్ని మనసుకళ్ళనిండా నింపుకున్న సరయూ మేనత్త
'మీరు సల్లంగుండాలి బిడ్డా!' అని
మనసార దీవెనార్తు లిచ్చింది.
సుభద్ర వెళ్ళినా
ఆమె చూపిన అపారమైన ప్రేమ
సరయుని కన్నీటి నదిగా అలా
ఎంత సేపు ప్రవహింప జేసిందో....



-దోరవేటి
సెల్:9866251679

పుస్తక సమీక్ష

# సమాజానికి గొప్ప సందేశమిచ్చే కథలు



'మబ్బుల చాటు చంద్రుడు' కథా సంపుటి రచయిత దారం గంగాధర్ బి.టెక్ చదువుతూ, ఉపాధ్యాయ వృత్తికి అంకితమయ్యారు. విద్యార్థులకు సాంఘీక శాస్త్రం బోధిస్తూ, సమాజాన్ని సమాజంలో భాగమైన వ్యక్తుల తీరు తెన్నుల్ని పరిశీలిస్తూ, వారిని, వారి మనఃస్తత్వాలని కథల్లోకి దింపుతున్నారు.

సేద్యం, సాహితీ సేద్యం అంటే ఇష్టపడే వీరు విజయవంతంగా ఆదర్శవంతంగా సేద్యం చేస్తున్నారు. మందారం (కథల సంపుటి), సంస్కృతి (కథలు) ఆరాటం (నవల), మాతృ దేవోభవ త్యాగమయి, నానమ్మ చెప్పిన కథలు (బాల సాహిత్యం) తితిలి (కథలు) మహమ్మారి (కరోన కథలు) వీరి సాహితీ సేద్యపు అపురూప ఫలాలు.ఎన్నుకున్న విషయమైదేనా లోతుగా శోధించటం వీరి స్వభావం. అట్టి ప్రశంసనీయమైన స్వభావమే వృత్తిలో ఎన్నో విజయ సోపానాలను అధిష్టింపచేసింది. ప్రవృత్తిఐనా సాహిత్యసేవలో పలు పురస్కారాలు, ఎన్నికగన్న పలు మన్నలు పొందేలా చేసింది. తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా వాస్తవ్యులైనా గంగాధర్ తెలంగాణ యాస భాషకు ప్రాణమిస్తారు. ఆ గడ్డమీది మమకారంతో ఆ ప్రాంతపు నేపథ్యపు కథలను తెలంగాణ మాండలికంలో వెలయించి డా॥ నందిని సిధారెడ్డి, కే.శే.సి.హెచ్.మధు లాంటి ప్రముఖుల ప్రశంసలందుకు న్నారు. 'తెలంగాణ కథా స్రవంతికి చేర్పు వీరి కథలు' అని సిధారెడ్డి గారి మన్ననలందుకున్నారు. తీపిగుర్తులు, తీరని కోరికలు, ఆత్మీయంగా పాఠకులతో 'షేర్' చేసికునే గంగాధర్ కథల్లో తెలంగాణ మట్టి పరిమళాలు కల్లాకపటమెరుగని పల్లెలు పల్లీయుల నిష్కపట అంతరంగాలు అనుబంధాలు, అక్షరమక్షరానా కనబడతాయి. ఆర్ద్రతను అనుభూతింపచేయటం, చిన్ని పదాలుతో వీరి కథలు పాఠకుల మనస్సులలో చెరగని ముద్రను వేస్తాయి. **'మందారం'** అన్న కలం పేరు పెట్టుకున్న గంగాధర్ కథలు చదివాక, పుస్తకం మూసేసిన తర్వాత కూడా వీరు సృష్టించిన పాత్రలు, సన్నివేశాలు, సంఘటనలు మరి కాసేపు మనసులో తిష్టవేస్తాయి. ఇదీ వీరి ప్రత్యేకత!



ప్రస్తుత కథా సంపుటిలో సప్తవర్ణ శోభిత ఇంద్ర ధనస్సులా ఏడు కథలున్నాయి. సింగిడిలోని రంగులు వేరు వేరున కలిసి, కనిపించి, కనువిందు చేసినట్లు, వేరు వేరు నేపథ్యా లతో ఇతివృత్తాలతో శోభిల్లుతాయి.

సంకలనానికి శీర్షికగా నిలిచిన మొదటి కథలో, చంద్రశేఖర్, వెన్నెలలు బాల్యం నుంచే పరస్పరం ఇష్టపడు తారు. ఒకర్నొకరు విడిచి ఉండలేనంత సాన్నిహిత్యం, దంపతులైతే కథ ఎలా నడిచేదో తెలియదుకాని రచయిత వీరిద్దరి మధ్య అంతస్థుల అంతరాన్ని సృష్టించి విడదీస్తారు. ఎవరి కాపు రాలు వారివి. అయినా మనస్సుల్లో వాడని వీడని అనురాగం ఓడలు బళ్ళయి,బళ్ళు ఓడలైనట్లు వెన్నెలను కారుమబ్బులు క్రమ్మి కష్టాల్లో పడవేస్తాయి. చంద్రం ఇన్కంటాక్స్ డిపార్ట్‌మెంటులో ఉన్నతోద్యోగి అవుతాడు. నీ చేతుల్లో ప్రాణం విడవాలని కోరుకున్న వెన్నెల చివరి కోరికను దేవుడు మన్నించడు. కాని, చంద్రం చేతుల మీదుగా పంచభూతాల్లో ఐక్యమవుతుంది వెన్నెల. పరిస్థితులు ఎంతటి అననుకూలంగా ఉన్నా, మనసుల్లోని మమతలు ఎన్నటికీ చావవు అనే గొప్ప సందేశమిచ్చే కథ ఇది.

అబలకాదు అన్న కథలో సుమిత్ర డాక్టరు. భర్త దయాకర్ డాక్టరే. ఓ కారు ఏక్సిడెంటులో దయాకర్ వెన్నెముక గాయపడి సంసారానికి పనికి రాకుండా అవుతాడు. అబల యైన సుమిత్ర మీద అన్న కృపాకర్ కన్నేస్తాడు. దంపతులిద్దరూ విడిగా ఉంటారు. కొన్నాళ్ళ చికిత్స అనంతరం దయాకర్ బాగుపడతాడు. కవల పిల్లలు సంతానం. సుమిత్రను భర్త తరపు బంధువులు, కృపాకర్ తప్పు పడతారు. అక్రమ సంతానం అంటూ కృపాకర్ కోర్టుకు వెళతాడు. చివరకు దయాకర్ దంపతులు ఐ.వి.ఎఫ్. ప్రక్రియ ద్వారా కవలలను కన్నారని డి.ఎన్.ఎ పరీక్షల వల్ల తేటతెల్లం అవుతుంది. అంతదనుక అటు పాఠకులు ఇటు ఇరుగు పొరుగూ పడుతోన్న ''టెన్షన్'' తొలిగిపోయి కథ సుఖాంతం అవుతుంది. స్వయాన డాక్టరు, లాయరు కాకపోయినా రచయిత మనకు వివరించే కోర్టు ప్రొసీడింగ్స్, జన్యుశాస్త్ర వివరాలు అబ్బురపరుస్తాయి. సంబంధిత ఫీల్డులో లోతైన శోధన చేస్తే తప్ప వ్రాయలేని కథ ఇది. గంగాధర్‌గారి లోతైన శోధన (Deep Study) కు హాట్సాఫ్.

1960కి తర్వాత జన్మించిన తెలంగాణా వాసులకు దొరలు దేశాయిల గడీలు, ఆకృత్యాలు అమానవీ యతలు తెలవ్వు, స్వాతంత్ర్యం రాక ముందు బడుగు బ్రతుకులు ఎంతటి దుర్భరంగా ఉండేవో **'స్వయంకృతం'** కథ వివరిస్తుంది. **'ఇంట్ల పీనుగుని పెట్టుకొనైనా, ఊరికి వచ్చిన దొర దగ్గరకు పోయి దొరకాళ్ళు మొక్కి రావాలి'** అన్న భయంకర సంఘటనను వర్ణించిన తీరు బావుంది. ఏ విపత్కర పరిస్థితి ఎదురైనా, నష్టపోయేది బడుగులే అంటూ ' ఏ దేశపు రాజులైనా తమ యుద్ధాల్లో ముందుండి ఎదుర్కొనే సిపాయిలంతా బడుగు బలహీనులే (పే. 42) అనటం, సమసమాజ నిర్మాణానికి నడం బింగించాలని(పే.45) చెప్పటం బాగుంది. 'అట్టడుగు వర్గాల వారిది ఎండ్రకాయ గుణం. ఒకటిపైకి పాకుతూంటే మరోటి దాన్నిపట్టికిందికి లాగుతుంది (పే.44) 'గొప్ప విశ్లేషణ'! ఏంథ్రొపాలజిస్టులు ఈ విషయంపై శోధించి నిగ్గు తేల్చాల్సిన విషయం.

మాతృభూమి కోసం కళ్ళను దివిటీలుగా చేసి మనను అనునిత్యం రక్షిస్తూ కాపలాకాస్తూ, మన కోసం తను ప్రాణాలను తృణప్రాయంగా ఘణం పెడుతున్న సిపాయిలకు అంకితమివ్వబడిన ఈ సంపుటిలో నాల్గవ కథ **'సిపాయి'**, దేశ రక్షణ వ్యవస్థను బాగా శోధించి ఆ వ్యవస్థలోని తీరు తెన్నులను, ప్రభుత్వం వారి యెడ చూపే ప్రత్యేకతను ప్రజలు వారి యెడ చూపాల్సిన గౌరవాన్ని కథ కన్నులకు కడుతుంది. రచయిత ఎన్.సి.సి.లో కేడెట్‌గా కేంపుల్లో పాల్గొన్నపుడు గమనించిన సంగతులు అన్నంత సహజంగా వర్ణించారు గంగాధర్. ఆంగ్లేయుల **'విభజించి పాలించు'** అన్న సిద్ధాంతాన్ని, పులిని ఎదుర్కోవలసిన 4 ఆవులు విడిపోవటంవల్ల ఎలా నష్టపోయాయో వివరించటం గొప్ప స్ఫూర్తిదాయకం.

ఇద్దరు మిత్రులు. ఒకరు విడాకులిచ్చిన మాజీ భార్య మరొకరు భార్యగా ఎదురైతే- ఊహే గమ్మత్తుగా ఉంది కదా! ఇలాంటి గమ్మత్తుయిన ఊహ చుట్టూ అల్లబడిన కథ **'తారుమారు'** ఆద్యంతమూ ఉత్కంఠతో సాగుతూ పాఠకులెన్నడూ ఊహించని మలుపులు త్రిప్పుతూ రచయిత కథ నడిపిన తీరు ప్రశంసనీయం.

స్థాలీపులాకన్యాయంగా పైన వివరించిన కథలే కాదు.

మిగతా మూడు కథలు సంఘ సంక్షేమానికి పెద్దపీటవేస్తూ వ్రాసినవి. సాహిత్య సృజన సమాజం పట్ల ఒక బాధ్యతగా భావించి వ్రాసిన ఈ కథలన్నీ మనలో మంచితనాన్ని సాటి మనుష్యుల యెడ సమాజం పట్ల ప్రేమని బోధిస్తాయి. అక్కడక్కడ రచయిత ఇచ్చిన కొటేషన్లు ఒక వెరైటీ రచయితకు అభినందనలు.

**ప్రతులకు:** దారం గంగాధర్
ప్రశాంత నిలయం
ఇ.నెం.5-11-121,
ఎల్లమ్మగుట్ట స్ట్రీట్
నిజామాబాద్-503 001
సెల్: 9848384777



- కూర చిదంబరం
సెల్: 8639338675

# తడి సంచీలు..

జీవితాలదేముంది?
మరణిస్తే తప్ప విలువలేని
ఈ జీవితాలదేముంది?
అబద్ధాల మడతల్లో దాచిపెట్టిన నిజాల్ని
రంగుల కలలుగా మార్చి జేబుల్లో వేసుకోసుకున్నాక
కరుడుగట్టిన నివాసగృహాల నుండి బయటపడిన
అర్థంలేని ఈ జీవితాలదేముంది?

ప్రజాస్వామ్యం గతాన్ని వెదుక్కుంటోంది
శ్రమజీవన ముఖాలన్నీ భవిష్యత్తేమిటో తెలియని
అగమ్యంలో పడివుంది
మానవ ప్రయత్నం స్వేచ్ఛా ధ్వనితో
చూపుల్ని బలవంతంగా విసిరి
వర్తమాన్నైనా ఆవర్తనం చేసుకోవాలి కదా?
ఇక మసకబారిన కళ్ళతో వెదికేదేముంది?

అవకాశాలన్నీ అవహేళనకు గురై
దేహాల మనోజ్ఞ రూపాలు బయటపడుతున్నాయి..
గుండెలో గాయాలు అగ్నిచిమ్ముతున్నాయి
పట్టణం, నగరం రెండూ ఒకే ప్రస్థానానికి తీరాలు
ఎక్కడా ఇమడలేనని చెప్పకనే చెబుతున్నాయి
ఈ దేశం ఆ దేశం ప్రత్యేకాలు లేవంటున్నారు కదా?
ఇక మనిషికి మనిషికీ మధ్య విబేధాలదేముంది?

భౌతిక యంత్రం నుండి మానవ బంధం వరకు
అవే మూసేసిన ద్వారాలు
మోసమో, మార్పో ఏదయినా దారి తప్పినట్లే కదా?
దోసిళ్ళ కొద్దీ అశ్రువులు
సమాజ జలాల్లోకి చేరాయంటే
స్వేచ్ఛ మసకబారినట్లే కదా?
కదిలే నీడల మధ్య నిలబడి మనల్ని మనం
గాలి చేతులతో వెదుక్కోవడానికి ఏముందని?

ఒక చేతిలో సంధ్యా సమయం
మరో చేతిలో సూర్యోదయం
జీవితం ఒక అంచులో పూలచెట్లూ..
మరో అంచులో ఆయుధ పంక్తులూ
ప్రశ్నించడానికి అవకాశమే లేదు కదా?
ఇక వీధి దీపాలతో మొరపెట్టుకోవడానికి ఏముందని?

ఆహారం, ఆహార్యం, అధికారం, ఆనందం
అన్నింటికీ పాతరేసి
భూమిని ఆశ్రయించిన స్థిర జీవితాలు తవ్వితే
దాహానికి కాల్వలు ఏర్పడటం తప్ప ఏముంటుంది?
నేరాలను బేరాలకు పెట్టే తెగింపుతో
సమరాలకు కాలుదువ్వే ఎత్తుగడ కాక మరేమిటి?
ఇక తుప్పుపట్టిన మనోగతాలకు సంస్కృతి ముసుగెందుకని?

తెల్లవారకముందే
చెత్తబుట్ట దగ్గర నిలుచున్న ఒక చిత్రం
తాగాడో, తన్ని తగలేసారో
తెలియకుండా రోడ్డువారగా
నిదురిస్తున్న ఒక దేహం
చెరచబడ్డ బిడ్డకు న్యాయం కోసం
అరిచి గోలపెడుతున్న అమ్మతనం
ఆరంతస్తుల భవనం నుంచి దూకో
ఊరిబయట బావిలోకి దూకో
కారణాన్ని కాలక్షేపంగా మార్చిన శవం
విషయాలన్నీ ఒకసారి పారిపోవచ్చు, పట్టుపడవచ్చు
ఏ ఒక్కరి ప్రవర్తనా మరొకరికి నమూనా కాదు కదా?
హత్య! ఆత్మహత్య! దారుణం! దాష్టీకం!
అశాంతి ఆనవాళ్ళు కదా?
ఇక అట్టహాసంగా సమాజంలో సంగ్రామాలెందుకని ?

ఇలా ముఖం లేని దేహాలన్నింటినీ పోగుచేసినా
బతుకు చిత్రాల్ని స్పష్టంగా గీయలేక
గడచిపోయిన కాలం సొరుగులో వేసి
కన్నీటి కలంతో కథలు రాయడం కాదు కదా? జీవితం!
ఇక రాత్రులన్నీ రాజులైనప్పుడు పహారాలెందుకని?

లక్ష్యం లేని అపకీర్తి శాలువాల్ని కప్పుకుని
కర్మాగార శిఖరాలన్నీ
అసహనపు స్తంభాల కెదురుగా నిలుచున్నాక
బుద్ధుడో, క్రీస్తో, మహాత్ముడో ఎవరైతేనేం
బయటపడే దారి దొరకడమే గొప్ప విశేషం కదా?
బతుకులన్నీ భయ, గంభీర పార్శ్వాల రూపాలైనప్పుడు
ఇక ప్రాచీనావశేషాలకై వెదుకులాట ఎందుకని?

మనిషి గాజుగదుల్లో నివాసం వున్నా
స్వర్గంలో ఉన్నా, స్వర్గం బయట వున్నా
మట్టితోనే కదా భౌతిక సంబంధం!
నా చేతిలోని కలం రాసినా రాయకున్నా
నా హృదయమే కదా ఆయుధం!
ఇన్ని తడి సంచీలు తవ్వుతున్న
స్వక్షేత్రంలో కర్షకులెందుకని?



-శైలజామిత్ర
9290900879

# "కువకువలు" (కథ)

ఓ చల్లటి సాయంకాలం హుస్సేన్ సాగర్ ఒడ్డున అటుపక్కగా ఓ విగ్రహం దగ్గర కూర్చుని ఉన్నా.

ఒక పావురం ఎగిరి వచ్చి నేలపై వాలి అటు ఇటు నడుస్తోంది... నేనున్నానని కాస్త కూడా భయపడటం లేదు.

అంతలో మరొక పావురం వచ్చి వాలింది. రెండు పావురాలు ఒకదాన్ని ఒకటి, ఒకనిమిషం కొత్తగా చూసుకున్నాయి.

ఆ తర్వాత వాటి కువకువలు మొదలయ్యాయి.

విచిత్రం అవన్నీ నాకర్థమవుతున్నాయి.

మొదటి పావురం రెండో పావురంతో ఇలా అంది "కొత్తగా కనిపిస్తున్నావు ఎక్కడి నుండి వచ్చావేంటి?"

దానికి రెండో పావురం ఇలా సమాధానం చెప్పింది "అక్కడ కూర్చుంది చూసావా! ఆవిడ ఉండే భవన సముదాయంలోనే... నేనూ ఉంటాను.. అక్కడి నుండే వచ్చాను." అది విని మొదటి పావురం

''భవన సముదాయంలో మీకు ఆహారం దొరుకుతుందా?" అని అడిగింది.

"అదే నేను చెప్పబోయేది...ఆవిడ ఉండే... ఆవిడే... మాకు రోజూ వాళ్ల కిచెన్ బాల్కనీ గోడ పైన తిండి గింజలు వేస్తుంది... నాకు, మా ఆవిడకు అవే ఆహారం! అంది రెండో పావురం.

"అవునా! మరి మిగతా మీ స్నేహితులకు ఆహారం ఎలాగా?"

"అవి రోజూ ఉదయమే ఎక్కడికో వెళ్లి ఆహారం సంపాదించుకుని, తిని... పొద్దు పోయాక ఇంటికి చేరుతాయి... మేము మాత్రం ఈవిడ వేసే తిండి గింజలతో కడుపు నింపుకొని, కడుపులో గింజలు కదలకుండా హాయిగా అక్కడే విహరిస్తుంటాము."

"మరి ఇక్కడికెందుకు వచ్చావు?"

"ఊరికెనే... ఆవిడ వస్తుందని ఫాలో అయ్యా! మళ్లీ వెళ్ళిపోతానులే!"

"అలాగా ఆవిడంటే అంత ఇష్టమా!" అంది మొదటి పావురం.

"అవును మాకు తిండి గింజలు వేయొద్దని ఎవరు ఎన్నిసార్లు చెప్పినా ఆవిడ వినలేదు అందుకే ఆవిడంటే నాకిష్టం!" అంది రెండో పావురం.

ఈ సంభాషణ వింటున్న నేను ఆశ్చర్యపోయాను నిజమే ఒక రోజు నేను కిచెన్ బాల్కనీలో పావురాల కోసం గింజలు చల్లి ఏదోపనిలో ఉండగా

నా స్నేహితురాలు కమల కాల్ చేస్తే స్పీకర్ లో పెట్టి మాట్లాడా!

"ఏం చేస్తున్నావే?" అని అడిగింది కమల "ఇప్పుడే పావురాలకి గింజలు వేసి లోపలికి వచ్చాను" అన్నాను.

" అయ్యో నీకు తెలీదా పావురాలకి గింజలు వేయటం మానెయ్! వాటి వల్ల చాలా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయట... ఈ మధ్యనే శాస్త్రజ్ఞులు కనుక్కున్నారు... అందుకే వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది" అంది కమల.

విని నవ్వాను "నాకు తెలుసు లేవే! అయినా... చుట్టుపక్కల ఎన్ని ఫ్యాక్టరీలు! ఎంత కాలుష్యం! అడుగుబయట పెడితే ఒక చెట్టు చేమ కనబడుతుందా? ఎన్ని వాహనాలు! ఎంత కాలుష్యం! ఇవన్నిటితో రాని ఆరోగ్య సమస్యలు... పావురాలతోనేనా వచ్చేది!" అన్నాను.

"అవును అవి మనకి దగ్గరగా ఉంటాయి కదా! రావచ్చేమో!" అంది కమల.

"ఇంట్లో పెంచుకోవటం లేదుగా! బాల్కనీలో నాలుగు గింజలు పడేస్తే... పాపం తిని వెళ్లిపోతాయి" అన్నాను.

"కాదులేవే నగరంలో వాటి సంతతి చాలా పెరిగిపోయింది ఇలా నీలాంటి వాళ్లు వాటిని పోషిస్తుంటే బాగా తిని సంతానాన్ని పెంచుకుని నగరం అంతా వ్యాపించాయి వాటి వల్ల ఆరోగ్య సమస్యలు తప్పవు అందుకే వాటిని గింజలు వేసి పోషించొద్దు అని చెప్తున్నారు లే!" అంది కమల.

"ఈ మనుషులు ఇంతే లేవే మన వల్ల జరిగే కాలుష్యం మాత్రం మనకి కనిపించదు ప్రకృతిలో భాగమైన వాటిని పరిశోధించి వేధిస్తుంటాం" అన్నాను.

అంతటితో మా సంభాషణ ఆగిపోయింది.

కానీ... పని అమ్మాయి రోజూ గొడవే "గింజలు వేయడం మానండమ్మా! ఈ పావురాల వల్ల ఇక్కడ అంతా కంగాలీగా ఉంటుందమ్మా!" అని.

"అది కుదరదులేవే కావాలంటే నెట్ వేయిస్తాను బాల్కనీకి... అపుడు లోపలికి రాకుండా ఉంటాయి" అని, నెట్ వేయించాను... అప్పటినుంచి బాల్కనీ బయట గోడమీదనే గింజలు వేయటం మొదలుపెట్టా.

అదంతా గుర్తుకొచ్చి ఆశ్చర్యంగా మళ్లీ ఆ పావురాలని గమనించటం మొదలుపెట్టా.

"మనం బాగాతిని సంతానాన్ని పెంచుకుని మన రెట్టల వల్ల మనుషులకి హానిచేస్తున్నామట" అంది రెండో పావురం.

మనుషులెంత కృతఘ్నులు! ఒకప్పుడు పక్షవాతం కమ్మి కాళ్లూ చేతులూ పడిపోతే మనల్ని చంపి మన రక్తంతో మర్దనా చేసుకునేవారట. మనల్ని చంపి వేయించుకుని తినేవారట. అలా మన సంఖ్య చాలా తగ్గిపోయిందట మా అమ్మమ్మ చెప్పింది. అంది రెండో పావురం.

"అవునవును మనం నేవీ వాళ్లకి ఎంతో ఉపయోగపడేవాళ్లమట! మనకున్న తెలివి తేటల్ని ఉపయోగించుకుని మనతో దూరప్రాంతాలకు లేఖల ద్వారా సందేశాలు పంపించుకునేవారట.

ఇపుడు అవసరం తీరింది... శాస్త్రవిజ్ఞానం పెరిగిందికదా!'' అయినా ఏమాటకామాటే చెప్పుకోవాలి సుమీ! ఇప్పుడు పక్షి ప్రేమికులు చాలా పెరిగారు... నగరంలో మనల్ని చూడటానికి వచ్చే పర్యాటకులు, నగరవాసులు మన కోసం గింజలు కొని వేస్తున్నారు. ఇక్కడ ఆ వ్యాపారం చేసుకునేవారికీ జీవనోపాధి లభిస్తుంది." అంది రెండోపావురం.

"తిండి గింజలు వేయకుండా మన సంతతిని అదుపు చేయాలనుకోవడం దారుణం కదా! పైగా

సంక్రాంతి పండగొస్తుంది...గాలిపటాలకు మాంజా దారాలు కట్టి

ఎగరవేసి మన ప్రాణాలు తీస్తారు జాగ్రత్త!" అంది మొదటి పావురం.

"అదేదో కొత్తరకం మాంజా అట. పోయినేడాది ద్విచక్ర వాహనం పైన వెళ్తున్న వ్యక్తి మెడకి చుట్టుకుని చనిపోయాడట. ఇక మనమెంత! జాగ్రత్తగా ఉండాలి మరి!" అని... ఇక నేను వెళ్తానంటూ తుర్రున ఎగిరిపోయింది రెండో పావురం.

మొదటి పావురం కూడా టపటపా రెక్కలు చప్పుడు చేస్తూ ఎగిరింది.

టప టప టప మనే శబ్దంతో మెలకువొచ్చింది. 'ఓహ్! ఇదంతా కలా!' అనుకుంటూ లేచి హాల్లోకి నడిచాను.

మనవడు అనిరుధ్, టీపాయ్ మీద చేతుల్తో టప టప మని కొడుతూ లయ బద్ధంగా "కావాలి! కావాలి! మాంజా కావాలి!" అని రాగాలు తీస్తున్నాడు.

"'ఏంటండీ! ఇంత పొద్దున్నే లేచి... తాతా మనవడు భజన మొదలెట్టారు" అన్నాను.

"సంక్రాంతి పండగొస్తుందికదా! కొత్త మాంజా కావాలంటున్నాడు" చెప్పారు మావారు.

"అలాగా!" అంటూ కూర్చుని నాకొచ్చిన కల గురించి చెప్పా.

అంతా విన్న అనిరుధ్. "నానమ్మా పావురాల దగ్గరికి వెళ్లినప్పుడు మాస్క్ వేసుకుంటే సరిపోతుందికదా! అన్నాడు. మళ్లీ

కాసేపు ఆలోచించి, "అయితే సాదా మాంజానే తెచ్చుకుందాం తాతా! మా ఫ్రెండ్స్ కీ చెప్తా! తాతా ఎక్కడబడితే అక్కడ పతంగులు ఎగరవేయకుండా ఒక మైదానంలో ఎగరేస్తే మంచిది కదా!" అన్నాడు.

వాడి ఆలోచనను మెచ్చుకోకుండా ఉండలేక పోయాము.

మొహం కడుక్కుని వంటగది బాల్కనీ వైపు తలుపు తీసా. నెట్ అవతల గోడమీద జంట పావురాలు కువకువ లాడుతూ దిక్కులు చూస్తున్నాయి.

వాటికి గింజలు వేయటానికి బయటకు వెళ్తూ "ఏ విషయంలోనైనా మనవంతు జాగ్రత్తలు మనం పాటించడం శ్రేయస్కరం కదా! అనుకున్నాను.



–లలితా వర్మ
9949672671

# నానీలు



-ఎన్. లహరి
9885535506

అతడు
నిత్య సంతోషి
జేబుకన్నీ చిల్లులే
చిరునవ్వయితే చెరగదు.

నాన్న అచ్చం
పాల పొంగు
ఎవరైనా
నన్ను మెచ్చుకుంటే చాలు.

ఇద్దరి మధ్య
గొడవ మామూలే
తర్వాతి నిశ్శబ్దమే
భయంకరం.

రాయి కూడా
పాఠం చెబుతుంది
తాను వ్యర్థం కాదని
శిల్పం దాగుందని

పెన్ను
రెండు రూపాయలదే
రాలిన అక్షరాలు మాత్రం
అమూల్యం.

నా కలానికి
తడి ఎక్కువ
ఎంతైనా
శ్రమలోంచి పుట్టింది కదా

పల్లెగాలి
పులకింప జేస్తుంది
అచ్చం
అమ్మ చేతి స్పర్శలా.

అన్నీ
ఉచితమే
దురదృష్టం ఏమిటంటే
కష్టం విలువ కనుమరుగు.

అమ్మఒడి లాంటిదే
పల్లెటూరు
అక్కున చేర్చుకొని
ఓదార్పునిస్తుంది.

రాత్రి నిద్రలో
వచ్చిన కలలు
పొద్దున ఇంటిముందు
పువ్వులై పూశాయి.

నీడ కూడా
భయపెడుతుందా?
ఆత్మ విమర్శ చేసుకో
తప్పేదో చేసుంటావు.

సెల్లు
బాగానే వినిపిస్తుంది
మనుష్యుల్ని
భౌతికంగా దూరం చేసి.

పచ్చిపులుసు ముద్దయిన
పరమాన్నమే
చెమట పోసి
వండింది కదా!.

కలం
కవి చేతి ఆయుధం
మార్చుకైనా, కూర్పుకైనా
అదే మూలం!

కన్నీళ్లు
అలుగు దుంకుతున్నాయి
చెరువు మాత్రం
కనపడదు.

కాస్త వినికిడి
తక్కువయ్యింది
మనస్సుకు
వెయ్యి చెవులు మొలిచాయి.

మా నానీ గాడి
మాటలన్నీ నానీలే
పుట్టింది
నా కడుపులోనేగా

స్టౌ మీద అన్నం
కుతకుత ఉడుకుతుంది.
ఆకలి లేచి
ఆడుతోంది.

కోపం కాదు
క్షణంలో దులుపు కోడానికి
ప్రేమ రా అది
శాశ్వతం!

స్వచ్ఛమైన
నవ్వు దొరకలేదా?
పసివాడి కేసి
చూడు చాలు

కలంలోంచి
పువ్వులు రాలుతున్నాయి
మొక్కలు మాత్రం
మనసులోనే.

ఒంటరితనానికి
ఆకలేస్తోంది
కవిత్వం ఉందిగా
తీర్చడానికి

మనసుకు
ప్రశాంతతే లేదు
అసాంతం డబ్బులో
మునిగి తేలుతున్నాడు.

అద్దంలో
నా ముఖం కొత్తది
మనసులోని ఆనందం
ఇవాళటిది మరి!.

చిన్ననాటి
స్నేహితులం
ఎన్నడూ
ఎండిపోని వట వృక్షాలం

అన్నింటికీ చావొక్కటే
మార్గమా...?
మరి లోకమంతా
ఎప్పుడో ఖాళీ అవ్వాలే!

తినీ తినక
కూడ బెట్టుకున్నాడు
ఇప్పుడు తినాలని,
కానీ అరగదు.

అమ్మ మీద
కవిత రాద్దామనుకున్నా
సిరా
చాలాదేమోననిపించింది.

వెలిగే కొవ్వత్తి
మంచి మనిషి ఒకటే
పరులకు
మేలు చెయ్యడమే

మా పాత టీవి
నాన్న బహుమతి
తీయలేను
పెట్టుకోలేను.

నిరంతరం
యుద్ధం చేయాల్సిందే
ధర్మ మార్గాన్ని
లక్ష్యంగా ఎంచుకుంటే

నీవేం
దేవుడివయ్యా!
మనుషులతో పాటు
మంచినే సృష్టించలేవా?

ఒంటరితనం
చాలా బరువు
ఒక రకంగా అది
జీవితానికి గురువు.

రైతుకి ఇష్టం
పచ్చ రంగు
కానీ బ్రతుకురంగు
నలుపౌతుందేందుకు?

మనసు ఎప్పుడూ
నిజమే చెబుతుంది
నిజం
నిప్పులాంటిదని తెలియక

ఓడిపోయావా?
బాధపడకు
గెలుపుకది
తొలి మెట్టు మరి!

పిల్లలకు
కార్పొరేట్ విద్య
బహుమతి
కన్నవారికి వృద్ధాశ్రమాలు.

చిన్న సాయమైనా
చాలా గొప్పదే
వారధికి
ఉడత చేసినట్లు

పిండాలు పెట్టి
ఎదురు చూస్తున్నారు
ఒక కాకి మాత్రం
నన్నే చూస్తుంది.

చిన్న కష్టాలకే
తల్లడిల్లటం
అవి తెలియకుండానే
పెంచిన ఫలితం

చీకటి నుండి
వెలుపలకు వస్తున్నావు కదా
లోకం
చూస్తుంది నీ వెలుగు

మాటలు
మంచిగానే వున్నాయి
మనసులోనే
కనిపించని మలినం.

కళ్ళు
చెమర్చాయి
అమ్మమ్మ జ్ఞాపకాలు
పదిలంగానే వున్నాయి.

రెక్కలుడిగిన
ఇద్దరమే మిగిలాం
పిల్లలకు
రెక్కలొచ్చాయి మరి!

ఎన్నో వాసనలు
తెలుసు నాకు
వర్షంలోని మట్టి వాసనకు
ఏదీ సాటిరాదు.

నా రాతలే
నాకు స్వాంతన
మోసం తాకి
మనసు వికలమైనప్పుడు

కులం, మతం అంటూ
కొట్టుకుంటున్నారు
కారిన రక్తం
రంగు మారదాయే!

కరెంటు పోయ్యినప్పుడు
ఆమె నవ్వింది
ఇప్పుడు ఆలస్యమైనా
పరవాలేదు.

పదిల పరచాలి
మధుర జ్ఞాపకాలు
దుఃఖంలో
సంతోషాన్నిచ్చేవి అవే!

బంధాల దారం
తెగిపోయింది
కానీ
మనసుకు తెలియడం లేదు.

# యశస్వీ! ఓ..కళా తపస్వీ!!



సినీ వినీలాకాశంలో
వెండివెలుగులు విరిసిన ఓ..సిరివెన్నెల
సంగీత సాహిత్య సౌరభాలను
సమ్మిళితం చేసి సంధించిన ఓ..సాగర సంగమం.

సంస్కృతి సంప్రదాయం అనుబంధం ఆప్యాయతల
విలువలను అభిమానులకందించిన ఓ..స్వరాభిషేకం
స్ఫూర్తిదాయక సందేశాత్మక చిత్రాలను
కళామతల్లి కంఠానికి అలంకరించిన ఓ..స్వర్ణకమలం
చిత్రసీమ ఖ్యాతిని
అంతర్జాతీయ స్థాయికి పెంచిన ఓ..సిరిసిరిమువ్వ.

ఆత్మగౌరవం తో అడుగుపెట్టి
శుభ సంకల్పాన్ని చేతపట్టి
స్వయం కృషితో ఎదిగి
జనుల హృదయాల్లో శృతిలయలను మీటిన ఓ..పద్మశ్రీ
దివికేగినా..
తన కళతో భువిపై అజరామరమైన
ఓ..కళాతపస్వి



-అయిత అనిత
సెల్: 89853 48424.

# చరిత్రను సృష్టించిన కళాతపస్వి

విలువలకు వలువకట్టి
సంప్రదాయాన్ని పరిరక్షించి
సంస్కృతికి పెద్దపీట వేసి
సంగీతానికి సువాసనలు అద్ది
నాట్యానికి సమున్నతస్థానాన్ని గూర్చి
కళలకు గౌరవాన్ని ఆపాదించి
తనదైన ముద్ర వేసి
సినిమారంగంలో దాదాగా నిలిచిన
పద్మశ్రీ
జీవన సాఫల్యాన్ని పొంది
సినిమాలో నూతన సొబగులద్ది
నూతన పంథాల్లో చరించి
చిత్రపరిశ్రమకు ఎనలేని గౌరవాన్ని
సంస్కారాన్ని నేర్పిన మహనీయుడు
మహోన్నత దర్శకేంద్రుడు
ఎందరికో మార్గదర్శకుడు
కళాతపస్వి
అర్ధ శతాబ్దంలో
అర్ధశతం చిత్రాలకు దర్శకునిగా
తన ప్రతిభను చాటుతూ
సామర్థ్యాన్ని నిరూపించుకుని
కుటంబవ్యవస్థకు ప్రతిష్టను పెంచి
ఎన్నో ఆణిముత్యాలను అందించి
నటులకు ఓ గుర్తింపును కలిగించిన
దర్శకరత్న
ఆత్మగౌరవంతో మొదలై
శుభప్రదంతో ముగిసిన సినీప్రస్థానం
మొదటి సినిమాకే నందిపురస్కారాన్ని పొంది
పద్మశ్రీ దాదాసాహెబ్ పాల్కే
జీవనసాఫల్య పురస్కారాన్ని అందుకున్న
తెలుగు దర్శక దిగ్గజం
ఇంకా ఎన్నెన్నో
వరించి వచ్చిన అవార్డులు పురస్కారాలు
శంకరాభరణం విడుదలైన రోజు
గురువారం చిత్రరంగ గురువు
శివైక్యం చెంది
కాశీ విశ్వనాథునిలో లీనమైన
ఆ మహనీయునికి ఘన నివాళి
నా అక్షరాంజలి....



-డా.చీదెళ్ళ సీతాలక్ష్మి
9490367383

# శాస్త్రీయ సంగీత స్వాతికిరణం

ఆత్మగౌరవం'తో తెరంగేట్రం చేసి..
'సిరి సిరి మువ్వల్ని' హృద్యంగా మోగించి..
'సప్తపది'తో కులాల్ని ఎదురించి.
'శృతిలయల' పట్టాలు తప్పకుండా..
తెరపై సంగీత 'సిరివెన్నెల'లు కురించించి..
'సాగరసంగమాన' 'శుభ సంకల్పం'తో..
'స్వర్ణకమలం'పై మెరిసిన 'స్వాతిముత్యం'
సంప్రదాయాల 'ఆపద్బాంధవుడు'
'స్వయంకృషి'తో 'శుభప్రదం'గా..
'జీవిత నౌక'ను నడిపిన 'జీవన జ్యోతి'
'స్వరాభిషేకం' చేసిన 'సూత్రధారులు'
"శుభోదయం' గడియన 'స్వాతికిరణం'
'కాలం మారిందం'టూ 'శుభలేఖ' పంపి..
'ఉండమ్మా బొట్టు పెడతా' అంటూ..
'అమ్మ మనసు'తో 'చెల్లెలి కాపురాన్ని'..
నిలిపిన 'శంకరాభరణం' సృష్టికర్త
భారత శాస్త్రీయ సంగీత మహాపోషకులు
కళాతపస్వి కాశీనాథుని విశ్వనాథుడు !



- మధుపాళీ
9949700037

# విశ్వనాథునికి దివ్వె

ఆత్మగౌరవముతో అడుగిడిన కర్మయోగి
చిత్రసీమకు కలిసొచ్చిన అదృష్టమై
నిండు హృదయముతో కళామతల్లిని
ఉండమని బొట్టు పెట్టి వుంచి
కాలం మారినా నేరాలు శిక్షలు పెరిగినా
చెదరక బెదరక సుడిగుండాల చిక్కక
కళాశారదకు సిరి సిరి మువ్వలు తొడిగి
సీతామాలక్ష్మికి శింగారాలు దిద్ది
శంకరాభరణ రాగమే యోగముకాగ
శంకరుడే అవధరించగా వినితరించగా !
శుభోదయాన శుభలేఖలు పంచి సప్తపదులు నడిపించి
ఆబాలగోపాలమును అలరించి
వాగర్థాలను నాదనృత్యాలను
కలబోసి కూర్చిన నవరసనటనంతో
సాగించెనె సాగరసంగమవైభవము
స్వాతికిరణాలసోకి స్వాతిముత్యాలు తేలి
శ్రుతిలయల వారసత్వము విరియగ
సిరివెన్నెల జల్లులు కురియగ
స్వర్ణకలముల పూయించెనే !

చిత్రసీమల సూత్రధారులందిరిలో
శుభసంకల్పముల మేల్కొలుపై
నిలిచి రమ్యమనోహర
చిత్రమాలికల శుభప్రదముగ ముగిసిన
నిండైన జీవితమే విశ్వనాధుని పండిన ప్రతిభ
పయనించెనె పరమేశుని పాదపట్టమై !
సుకృత రసయోగసిద్ధౌషధ పానము చేసి
యశోకాయమందిన ధన్యుడు విశ్వనాధునికి
జరామరణములు దరిచేరవుకదా



-శ్రీరమ్య
అమెరికా
+1(862)254-1604

# కడుపు నిండా కన్న ముత్తైదువు

మా పెరట్లో పిట్ట రెట్టే స్తే
రాళ్ల సందుల్లోంచి పురుడు పోసుకొని
నేలపై నిటారుగా నిలబడి
భానుడి లేత కిరణాలకు
చంటి పిల్లలా నవ్వుతుంది ఓ జామ మొలక.

ఆశల హరివిల్లును ఆకాశం వైపు పేర్చుకుంటూ
శైశవం నుండి కౌమారంలోకి కోమలంగా
ఈ మధ్యనే అడుగు పెట్టింది
కొమ్మ రెమ్మలతో అందాలన్నీ వలకబోస్తూ
పట్టు పరికిణిలో పడచమ్మాయిలా
ఇప్పుడది కంటికి కనువిందు చేస్తూ
అపురూపంగా కనిపిస్తుంది
వెండి వెన్నెల రంగులతో
తనువంతా విరబూసిన
మకరందపు కుసుమాలతో
బహుదూరంలో ఉన్న భ్రమరాలకు
వయ్యారంగా గాలం వేస్తూ కన్నెపిల్లలా
తన చుట్టూ తిప్పుకుంటుంది

కొమ్మ రెమ్మల మాటున దాగిన
పింద బుడతలు నిండు చందమామలై
కొమ్మలను వంచి నేలను ముద్దాడుతున్నయ్
ఇప్పడది కడుపు నిండా కన్న ముత్తైదువై
చిరు గాలితో సన్నగా నవ్వుతుంది.

ఎండిన పేగులను ఇప్పుడది అమ్మ లా
అక్కున చేర్చుకుంటాంది
చిరాకు చేసే చిగురుటాకులకు
ఊయలై ఊపి నిద్ర బొంతను కప్పుతాంది
అమ్మలక్కలకు పనంతా తీరినంకా
ముచ్చట్ల మూటలను విప్పుకునే కూడలైతాంది
పండుటాకులకు మది పొరల్లో
పేరుకుపోయిన గతాలను పాతాల గడియ
వేసి పైకి లాగే అపురూపమైన వేదికైతాంది
కాయల బరువుతో వంగిన కొమ్మలకు
నిట్టాడి కర్రలను నిలబెడుతూ
భానుడి తాపాన్ని నిలవరించడానికి
నీటి బొట్టును ఎరువు రొట్టెను వేసుకుంటూ
నేనిప్పుడు తోట మాలినైనాను .
దానికిప్పుడు నేను
ఊత కర్ర నైనాను.



-తాటిపాముల రమేశ్
7981566031

# కొత్తేడాది.....

గోడకు కొత్తంగేసినట్లు కొత్త క్యాలెండర్ తెచ్చి
మొలకేసుడే మాకు తెల్సిన కొత్తేడాది ....
సంవత్సరాలు మారిన సంపాదన ఎక్కిరిస్తూనే ఉంది..
తారీకు మారిన మా తలరాతలు
తలుపు సందుల్లోంచి తొంగి చూస్తూనే ఉన్నాయి.....
ఉన్నోడికి పన్నెండు నెలలు పండగైతే...
లేనోడికి లెక్కకు రానన్ని పస్తులున్న రోజులు.....
ఒక్క రాత్రి నిషా కోసం
సీసాలు ఖాళీ చేసుడే మీ కొత్త సంవత్సరమైతే.....
ఏండ్ల సంది ఒడ్వని
దుఃఖం మా దుప్పట్లో దూరి
మమ్మల్ని "జో" కొడుతూనే ఉంది....
ఉన్నోడు నాలుగ్గంటల కోసం పెట్టే ఖర్చు ..
పేదోడు రెండు నెలల బతుకును ఇగ్గుకస్తడు...
అయినా మన సదువు సంపాదననిచ్చిందని
సంస్కారాన్ని ఇవ్వలేదు కదా...
ఆకలి కడుపులు రోడ్డెక్కి అడుక్కుటాంటే....
కొత్త సంవత్సరం ఈలలు వేస్తూ
వారిని ఆహ్వానిస్తుంది...
అంకెలు, సంకెలు మారుడు కాదు
కొత్త సంవత్సరమంటే...
చేసిన తప్పులకి
తలవంచి మంచి మార్గాన
నడుసుడు, నడిపించుడు.....



-తుమ్మల కల్పన రెడ్డి
9640462142

# నాయకులే ముద్దు

నమ్మక - ద్రోహులు కొందరు
స్థిరచిత్తముతో నుందరు
పలుమార్లు రంగులను
మార్చుకొని బత్కుతుందురు!

కొంత మంది దొంగలు
హితమెరుగని లంగలు
సిద్ధాంతం గాలికొదిలి
జీవించెడి కొంగలు!

నీతి వద్దు రీతి వద్దు
దేశ వృద్ధి గీతి వద్దు
పదవొక్కటి వుంటె చాలు
దోయుటకును లేదు హద్దు!

దళితులంటె గిట్టదు
ధర్మ పథము నచ్చదు
దుర్మార్గుల బుద్ధులకు
దయాగుణం వుండదు!

గోతికాడి నక్కలు
పీక్కతినే కుక్కలు
మోసగాళ్ళు గెలిచినంక
చూపిస్తరు చుక్కలు!

గోముఖ జీవులు కొన్ని
ఆశల వలలను పన్ని
కొల్లగొట్టె కోట్లు కోట్లు
బడుగుల బతుకుల దన్ని!

రాజకీయ పండతో
మదమెక్కిన కండతో
పేదల ముంచిరి కొందరు
కఠినమైన గుండెతో!

రాజకీయమే ఆశ
రాజకీయమే ధ్యాస
స్వార్థపరుల కెల్లప్పుడు
రాజకీయమే శ్వాస!

వద్దు వద్దు వద్దుర
వొట్టిమాట లొద్దుర
హామీలను నెరవేర్చిన
నాయకులే ముద్దుర!



-వడిచర్ల సత్యం
9441350137

పుస్తక సమీక్ష

# బీద కళాకారుడి పాటల పుస్తకం "మట్టిపూల వాసన"





తాను చదువుకున్న పాఠశాలను ఎంతో సుందరంగా కట్టించి తీర్చిదిద్దిన తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ఆవిష్కరించిన అదే ప్రాంతానికి చెందిన పాటల మట్టి పూల వాసన శివంది అశోక్ కుమార్ రాసిన ఈ పాటల పుస్తకం లో సామాజిక మరియు భక్తి రసమైన పాటలు ఎన్నో ఉన్నాయి. బీబీపేట మట్టి వాసనగా ఈ పాటలు వ్యాపిస్తున్నాయి తెలంగాణ ఉద్యమంలో వేదికలపై పాటలు పాడిన శివుని అశోక్ కుమార్ అనంతరం తన పాటలకు పదును పెట్టి వివిధ సందర్భాలలో రాసిన పాటలను ఈ పుస్తకం నిండా ఉంచాడు.

ముఖ్యంగా ఈ కవి తాను పాటలను అద్భుతంగా రాయగలడు అదేవిధంగా తన గాత్రం ద్వారా మంచిగా పాడగలరు ఇలాంటి కవులు తెలంగాణ నిండా ఎంతో మంది ఉన్నారు కానీ ఎలాంటి చదువు లేకుండా ఈ కవి పాటలను రాస్తున్నాడు పాడుతున్నాడు ఈయన ఎంతో బీదవాడిగా ఉన్నప్పటికీ పోతనమాత్యుని ఆదర్శంగా తీసుకొని తన పాటల ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నాడు తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా శాఖ ఈయన ప్రతిభను గుర్తించి ఈ పాటల పుస్తకాన్ని తీసుకు రావడంలో ఎంతో చొరవను చూపించింది దీనికి తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి గారు తోడ్పాటును అందించారు బీబీపేట గ్రామస్తులు ఈ పేద కళాకారునికి సహాయం చేసి ఈ పుస్తకాన్ని విడుదల చేయించారు దీనికి ఎంతో మంది కృషి చేశారు వారందరి అభిమానాన్ని శివంది అశోక్ కుమార్ పొందడం చాలా గొప్ప విషయం సివంది అశోక్ కుమార్కు భక్తి ఎక్కువ అలాగే సామాజిక పాటలపై పట్టు ఎక్కువ ఈయన కలం చైతన్యమై సాగిపోతుంది శృతి లయలు భావాలు, రాగాలై చరణాలై పల్లవులై పదాలు అల్లుకుపోతాయి ప్రతిపాటలో ఏదో కొత్తదనం కచ్చితంగా కనిపిస్తుంది. ఏ అంశం ఎంచుకున్న దానిలో పూర్తిగా నిమగ్నమయ్యే శోధన చేసి ఈయన పాటలను రాస్తాడు అందుకే ఆ పాటల్లో గాఢత ఉంటుంది పాటలో అలంకరణ అద్భుతంగా ఉంటుంది కొన్నిసార్లు ఈయనను చూస్తుంటే పాట కోసమే ఈయన పుట్టాడని పిస్తుంది పాటను తన శ్రమ సౌందర్యం లో ఈయన భాగం చేశాడు సంగీత ధారను తన ఓదార్పుకు ఆధారంగా మలుచు కున్నాడు వసంతం ఏదో ఒకనాడు తన జీవితంలో వస్తుందని గట్టిగా నమ్ముతాడు ఈయన కూలీ పని చేస్తాడు కూలీ పనిలో కూడా దైవాన్ని తలుచుకుంటున్నాడు విధి బలమై తనను విసిరేస్తు వస్తున్న కష్టాన్ని నమ్ముకుంటూ ఉదయిస్తున్న పాటల సూర్యుడితడు

అశోక్ కుమార్ రాసిన ఈ మట్టిపూల వాసన పుస్తకంలో 53 పాటలు ఉన్నాయి దీంట్లో సామాజిక కోణంలో చాలా పాటలు ఉండగా భక్తిరసమైన పాటలు కూడా కొన్ని ఉన్నాయి ముఖ్యంగా కామారెడ్డి ప్రాంతంలో ఉన్న కొన్ని ప్రదేశాలను చాలా చక్కగా పాటలల్లో ఈయన రాశాడు దోమకొండ గడికోట మీద అలాగే భారతమ్మ బిడ్డ సుభాష్ రెడ్డి అంటూ సుభాష్ రెడ్డి గారి సేవలను కీర్తిస్తూ ఈయన పాటలు రాశాడు బీబీపేట మండలం అనే శీర్షికతో పాటు రాశాడు అదేవిధంగా దళిత బంధు కేసీఆర్ అంటూ కేసిఆర్ పై కూడా పాటలను రాశాడు సామాజిక కోణంలో సపాయి సిపాయి అంటూ తల్లిని మించిన దైవం లేదు అంటూ అహము వీడనిదే అంటూ అంతులేని బాధల అంటూ తెలుగు భాష కీర్తిని కూడా చాటాడు పదవీ విరమణ పొందే గురువును గురువు సేవలను కీర్తిస్తూ పాట రాశాడు ఆర్టీసీ కార్మికులు పడే వెతలను కూడా పాటగా ఈయన రాశాడు పేద కులం ఇది కొత్త కులం అని బీద వారి గురించి రాశాడు ఎంత కాలం ఇంకెంత దూరం అంటూ సామాన్యుని కష్టాలను రాశాడు.

తెలంగాణ సాయుధ పోరాటం లో దొరలకు ఎదురెడ్డి నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మను తలుచుకుంటూ సివంది అశోక్ రాసిన పాటలో పల్లవి ఎంత చైతన్యవం తమై ఉంటుందో ఒక్కసారి చూడండి ఈ పాటను ఆయన నోట వినాల్సిన చక్కని పాట

**ఆదిశక్తి ఓ ఐలమ్మ వర ఝాన్సీవో చాకలి ఐలవేల్పువైన సీతాలమ్మవో తెగువలో తెలంగాణ మాం చాలవు ఓరుగల్లు జిల్లా కన్నా రాని రుద్రమవు అమ్మ ఐలమ్మ నీకు వందనం తల్లి ఏమి స్థితిని రుణం**

**ఎత్తుకొని నిలిచే నేడు మన కులం సగర్వంగా పొగుడుతుంది రాష్ట్ర జనం**

**మేడే కవితా గానాలు కార్యక్రమంలో ఈయన పాడిన పాట అందరిని ఆలోచింపజేసింది**

**తరాలెన్నో మారినా తలరాతలు మారలే**

**శ్రమ జీవుల బతుకున అడుగడుగు గోసలే**

**కార్మికుల కళ్ళలో కారు చిమ్మ చీకటే**

**ప్రపంచంలో ప్రతి దినము ఆకలితో మరణమే**

అంటూ కార్మికులు పడుతున్న గోసను తన పాటలో పల్లవిగా ప్రయోగించాడు సృజనాత్మకతతో ఆలోచించడమే కాకుండా కూలి పని చేసే శ్రమజీవిగా తాను పడిన బాధలను ఈ పాటలో పదాలుగా మలిచాడు

**తాపీ ఒక చేతితో తట్ట మరో చేతిలో**

అంటాడు తాను చేసే పనినే ఈ పాటకు చరణాలుగా వాడాడు కూలీ పని హమాలీ పని చేసే వారి కష్టం రాల్చే చెమటబొట్టు వారికి దొరికే చాలీచాలని కూలీ పైసలు వాటితో కుటుంబ పోషణ ఎంత కష్టమవుతుందో ఈ పాటలో తెలియజేశాడు.

నడి నెత్తిన ఎండలో ఉడికేసిమిటీ సంచులు

దించుతుంటే లారీ నుండి కారునులే చెమటలు

ఇది అశోక్ యొక్క శ్రీయ అనుభవ పదాలు తాను పడిన కష్ట చెమటలకు ప్రతిరూపాలు

ఇక పదవీ విరమణ చేసి పాఠశాల నుండి వెళుతున్న ఉపాధ్యాయుని తలుచుకుంటూ

అక్షరాలు దిద్దించిన గురువా మీరు వెళుతుంటే

ఒక్క మాటైనా రాదే వీడ్కోలు ఇమ్మంటే

ఈయన పాటల్లో సంగీతం ప్రవాహమై సాగుతుంది దాంట్లో ఎలాంటి పదాలైనా సులభంగా రచయిత పెట్టగలుగుతున్నాడు.

దేశంలో ఉన్న కులం పేద కులం అంటూ పేద కులం శీర్షిక రాసిన పాటలో

**ఆ సాముల మోసాలకు ప్రాణం తెగిపోయెను**

**ఆవేదన నాదాలతో సవయాత్ర సాగేను**

**అంటూ చలనంలో పలికిన పలుకులు కదిలించి వేస్తాయి**

అశోక్ రాసిన ఈ మట్టిపూల వాసన పుస్తకంలో సామాజిక సమస్యలపైనే కాకుండా భక్తి పాటలు దైవ స్తుతి చేస్తూ రాసిన పాటలు కూడా ఉన్నాయి ఈ కవికి భక్తీ ఎక్కువ పెద్దలపట్ల గురువుల పట్ల చాలా గౌరవం భక్తి సమాజం పట్ల ఆసక్తి సమాజం చెడును దూరం చేసి మంచి సమాజ నిర్మాణానికి పాటుపడే తపన కానీ ప్రతి అడుగున తన బీదరికం ప్రతి చోట వెక్కిరిస్తున్న ది కడు నిరుపేద అయిన శివంది అశోక్ కుమార్ లాంటి కళాకారులను ఆదుకోవాలని ఇది చాలా అవసరమని ప్రతి సంఘటన చాటుతున్నది ఇలాంటి సందర్భంలో చక్కని పుస్తకాన్ని రూపకల్పన చేసిన బీబీపేట గ్రామస్తుల సహకారం పెద్దలు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి గారి సహాయము కవుల సహాయం తో ఈ పుస్తకం రూపుదిద్దుకుంది ఈ పుస్తకంలోని పాటలు అందరికీ ఉపయోగపడతాయని ఈ పుస్తకం చదవాల్సిన అవసరం అందరికీ ఉందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ చివంది అశోక్ కుమార్కు శుభాభినందనలు తెలియజేస్తున్నాను

**ప్రతులకు**
శివంది అశోక్ కుమార్
బీబీపేట గ్రామము మండలము
కామారెడ్డి జిల్లా
9618818314.



- సిరిసిల్లా గఫూర్ శిక్షక్
9849062038

## నానీలు

బట్టలు
తెల్లగా ఉండాలంటావు
జుట్టు తెల్లబడితే
ఎందుకేడుపు?

ఉదయం ఐదుకే లేస్తా
యోగాకు కాదు
పక్కింట్లో వేసిన
పేపర్ తోచ్చేందుకు!

నగల షాపులో
లైట్ల తళుకు బెళుకులు
క్రెడిట్ కార్డులకు
బెణుకులు.

బరువైన
పుస్తకాల సంచి
ఓ కొండ చిలువ
బాల్యాన్ని మింగేస్తోంది.

నేతలు
భూకబ్జా చేస్తున్నారు
ధరలు నింగిని
కబ్జా చేస్తున్నాయి.

చదువుల తల్లి
చతికిలబడింది
యోగా-ధ్యానానికి
సమయం దొరక్క!

నింగిలో
అవన్నీ చుక్కలా?
కావు, నానీల
జాబిలి ముక్కలు!



-చిమ్మపూడి శ్రీరామమూర్తి
9704177270

## నానీలు...

ఏదో ఎదురొస్తే
కాదు అశుభం
దూసుకుపోతే
అంతా శుభమే.

నెల నెలా వచ్చే
కరెంటు బిల్లు
లేటైతే తప్పదు
జేబుకు చిల్లు.

నేతల మధ్య
అనవసర వైరాలు
రాష్ట్రాలకు తప్పదం
రుణ భారాలు

పేదోడి కడుపుకు
దొరకవు రోటీలు
పుట్టుకొస్తున్నయి
కొత్త పార్టీలు.

దేశానికీ రైతే
పెద్ద దిక్కు
రోజు అతనికి
మనసులో మొక్కు.

దిగజారుతన్న
నేతలు
ఓట్లతో పెట్టాలి
వారికి వాతలు.

అరచేతిలో
నీలి తెరలు
నేటి సమాజంలో
పెరిగెను అరాచకాలు.

మత్తు పదార్థాలతో
కొంత కిక్కు
శరీరం అగును
పూర్తిగా డొక్కు



-శ్రిష్టి శేషగిరి
9290652632

## బాలల గీతి

పిల్లలం...పసి పిల్లలం
చాచా నెహ్రూ పువ్వులం
గాంధీ కలల కూనలం.

పిల్లలం...చిరు జల్లులం
భగత్ విప్లవ జ్యోతులం
సుభాష్ ఆశయ సాధకులం.

పిల్లలం...ఆకాశ తారలం
సర్దార్ గుండె సవ్వడులం
తిలక్ చైతన్యపు వారసులం.

పిల్లలం...నింగిలో మెరుపులం
అల్లూరి నిప్పు కణికలం
ఆజాద్ అడుగు జాడలం

పిల్లలం...నేలపై పిడుగులం
వివేకుడి స్ఫూర్తి వీచికలం
సర్వేపల్లి క్రమశిక్షణా వారధులం



-కయ్యూరు బాలసుబ్రమణ్యం
9441791239

## నేటి నిజాలు

కాకివలె గట్టిగా అరిస్తే
విసుగుకొంటాది ఈ లోకం
కోకిల వలె కూత కూస్తే
కూకూ అని
జంట కలుపుతుంది ఈ లోకం.

చెయ్యి చెయ్యి కలిపితే
చెలిమి చెలిమి పెరుగుతుంది
కాలు కాలు తగులుతే
కయ్యం ముదురుతుంది.

పిల్లలు కేకలు వేస్తే
పిల్లలే కదా అంటారు
పెద్దలు కేకలు వేస్తే
పిచ్చి వారంటారు.

నీటి ప్రవాహానికి ఎదురేగితే
నీటిలో కొట్టుకొని పోతాము
నీతి తప్పి నడుచుకుంటే
అపకీర్తి పాలవుతాము.

ఆకలి తీర్చేది ఆహారం
అహంకారాన్ని పెంచేది అధికారం

పదును పెడితే పంట పండుతుంది
మనసుపెట్టి పనిచేస్తే
మనుగడ ఉంటుంది.

పెండ్లి సమయంలో కాలుకు కాలు తగిలితే
సాంప్రదాయం అంటారు
పెండ్లి అయిన తరువాత
కాలుకు కాలు తగిలితే పోట్లాడుకుంటరు.

అద్దం మెడలో కట్టుకుంటే
తెలియదు మొఖము అందం
అద్దంలోకి చూస్తేనే తెలుస్తుంది
మొఖము అందం.

పదార్థాలు కొరకడానికి కావాలె
పంటిలో బలం
ప్రజా ప్రతినిధులుగా గెలవాలంటే
కావాలి ఓట్ల బలం.

వయసు పెరిగిన కొద్ది
మనసు పడి వస్తాయి రోగాలు
పైస పెరిగిన కొద్ది
మనసుట్టే తిరుగుతారు
సుట్టాలు పక్కాలు.



- సిరిగాద శంకర్,
9493301985

# పరీక్షలపై చర్చ



-యువరాజ్ మలిక్
డైరెక్టర్:నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా

**సుదీర్ఘ జీవితంలో, పరీక్ష అనేది మిమ్మల్ని మీరు సవాలు చేసుకునే అవకాశాలలో ఒకటి, దానిని మీ కలలన్నిటికీ ముగింపుగా, జీవన్మరణ ప్రశ్నగా చూసినప్పుడు సమస్య తలెత్తుతుంది. ఏ పరీక్షనైనా ఒక అవకాశంగా తీసుకోండి.**
-గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

'పరీక్షలపై చర్చ' (పరీక్షా పే చర్చ) గౌరవప్రదమైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీగారి ద్వారా పరీక్షలకు సిద్ధమయ్యేలా యువతరాన్ని వెన్నుతట్టి ప్రోత్సహించడానికి, ఈ ప్రక్రియలో ఒత్తిడిలేని అభ్యాస వ్యవస్థను సృష్టించడం 'ఎగ్జామ్ వారియర్స్' చొరవలో భాగంగా ప్రారంభించబడింది. ఈ విప్లవాత్మక చొరవ ఇదే విధమైన పరిస్థితిలో ఉన్న ఇతర విద్యార్థులతో, వారి పరీక్షలకు సంబంధించిన వివిధ సమస్యలను ఎదుర్కొనే అవకాశాన్ని కల్పించడం ద్వారా చిన్నపిల్లలను చేర్చుకోవడానికి, వారికి సహాయం చేయడానికి చేసే మొట్టమొదటి ప్రయత్నం. ఓపికగా వినడానికి, సమస్యలను అర్థం చేసుకోవడానికి, సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంలో సహాయపడటానికి ఆసక్తి ఉన్న ఒక స్నేహితుడు, తత్వవేత్త, మార్గదర్శి వంటి కీలక వాటాదారులు తమ భయాలను, సందేహాలను ప్రధానమంత్రికి స్వేచ్ఛగా వ్యక్తీకరించే వేదికను ఇది విజయవంతంగా సృష్టించింది.

వివిధ వయస్సుల, వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఈ చర్చావేదికల వల్ల పరీక్షలు, మానసిక ఆరోగ్యం, విద్యపై వారి దృక్కోణాన్ని విస్తృతం చేయడంలో ప్రయోజనం పొందారు. అదే సమయంలో వారి పట్ల సానుకూల దృక్పథాన్ని కూడా పెంచుకున్నారు. ఈ చొరవకు కొనసాగింపుగా పరీక్షలపై చర్చ 6వ ఎడిషన్ 27 జనవరి 2023న జరిగింది.

'పరీక్ష' అనే పదం తరచుగా 'ఒత్తిడి, 'ఉద్రిక్తత', 'పీడన'కి పర్యాయపదంగా ఉంటుంది. పరీక్షలు సమీపించిన వెంటనే విద్యార్థులలో మాత్రమే కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలలో కూడా భయం అనే భావం వ్యాపిస్తుంది. సామాజిక అంచనాలు, తోటివారి ఒత్తిడి ఈ ఆందోళనలకు తోడవుతుంది. ముఖ్యంగా విద్యావ్యవస్థ కాలక్రమేణా మరింత పోటీ వ్యవస్థగా మారుతోంది. ఇంజినీరింగ్, మెడికల్ ఎంట్రన్స్ వంటి అత్యంత ప్రత్యేకమైన పోటీ పరీక్షల అతి పాత విధానం ద్వారా ఒక హడావిడి, తీవ్రమైన క్రియాశీలత, అభద్రత సంస్కృతి కూడా ప్రచారం చేయబడింది. ఈ కారకాలు విద్య నిజమైన అర్థాన్ని, అంటే సృజనాత్మకత, స్వేచ్ఛా అనే ఆలోచనను తీసివేసే హానికరమైన వాతావరణాన్ని సృష్టించడమే కాకుండా విస్తృతంగా సులభతరం చేస్తాయి. విలువ ఆధారిత అభ్యాసం, సమాచారంపై పరీక్షలపై పట్టుబట్టడంతో, పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, మంచి పనితీరును కనబరచాలనే కోరిక మధ్య నిరంతరం ఒక సంఘర్షణలో నిమగ్నమై ఉన్నారు.

విద్యార్థుల మానసిక, శారీరక శ్రేయస్సుకు అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించడానికి, పరీక్షపై చర్చను సంస్థాగతీకరించడం ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది.

జాతీయ విద్యా విధానం 2020 "విద్య, ప్రోత్సాహం, జ్ఞానోదయం" అనే దాని నినాదంతో విద్యను మొత్తం సమాజానికి ఒక విజయంగా పరిగణించే విధంగా ముందుకు సాగే ఆలోచనను అందిస్తుంది. ఇది పరీక్షలపై చర్చ ప్రదర్శించడానికి ఉద్దేశించిన భాగస్వాములను పరిచయం చేస్తుంది. దేశం నలుమూలల నుండి విద్యార్థులు మాత్రమే కాకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యావేత్తలు కూడా పాల్గొనగలిగే అటువంటి గేమ్-ఛేంజింగ్ ప్లాట్‌ఫారమ్ సృష్టి. ఇది వారి అభిప్రాయాలను, ఆలోచనలను ముందుకు తీసుకురావడానికి, వారిని ఇబ్బంది పెట్టే సమస్యలు, కారకాల గురించి చర్చించడానికి ఒక వేదికను అందిస్తుంది. ఈ పరస్పర చర్చ (ఇంటరాక్టివ్) ఉద్యమం రాబోయే శతాబ్దం కొత్త ఔన్నత్యాలను సాధించేలా, యువతరాన్ని కొత్త కలలు, తీర్మానాలు, ఆకాంక్షలతో ముందుకు సాగేలా చేయడం కోసం ఒక పరిష్కారం, పిల్లల విజయాలను ప్రతిష్ఠగా చూడవద్దని, లక్ష్యం అనేది ఏదైనా చెయ్యడానికి 'అవడానికి' ఒత్తిళ్ల గురించి ఆందోళన చెందకుండా ఉత్పాదకత, ఆసక్తికరంగా ఏదైనా 'చేయడం'తో సంబంధం కలిగి ఉండాలి అని తల్లిదండ్రులు, సహచరులు, ఉపాధ్యాయులను పిఎం మోదీ కోరారు.

> 'పరీక్ష' అనే పదం తరచుగా 'ఒత్తిడి, 'ఉద్రిక్తత', 'పీడన'కి పర్యాయపదంగా ఉంటుంది. పరీక్షలు సమీపించిన వెంటనే విద్యార్థులలో మాత్రమే కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలలో కూడా భయం అనే భావం వ్యాపిస్తుంది.

ఈ సెషన్లలో జరిగిన చర్చలు అభ్యాసకుల చివరలో ఉన్న ఇబ్బందులతో పాటు విద్యా వ్యవస్థలోని లోపాలపై విస్తృత దృక్పథాన్ని, లోతైన అవగాహనను పొందడంలో గణనీయమైన ప్రభావాన్ని చూపాయి. శ్రీజూ3 2020 అందించే ప్రాక్టికల్ అభ్యాసం ప్రవేశపెట్టడం, వృత్తిపరమైన అధ్యయనాలకు సమానమైన ప్రాముఖ్యత (వెయిటేజీ) ఇవ్వడం, ప్రాంతీయ భాషలో బోధన, ఏ కారణావల్లనైనా చదువు మానివేసిన వారు (డ్రాపవుట్‌లు) వదిలి పెట్టిన స్థానం నుండి తిరిగి కొనసాగించే అవకాశం, ఒకేసారి నిర్వ హించే బోర్డ్ పరీక్షల కంటే బహుళ పరీక్షల ద్వారా స్కోర్ చేయడం వంటి అవకాశాల ద్వారా భయాలు పరిష్కరించ బడ్డాయి. దాని విడుదల పరీక్షలపై చర్చ పరస్పర చర్యలకు మార్గదర్శక వెలుగుగా కూడా చూడవచ్చు. ప్రపంచంలో ఎప్పటికప్పుడు మారుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాలసీ రూపొందించబడినందున, తదనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలనే ఆలోచన అనువైన విధానాన్ని నిర్ధారిస్తుంది, అనుకూలమైన ఫలితం వాగ్దానం చేస్తుంది.

ఇంకా, రోట్-లెర్నింగ్ పద్ధతిని అనుసరించడానికి, వారిపై భారం పడకుండా విద్యార్థి-స్నేహపూర్వక విధానాన్ని ఉపయోగించి యువ మనస్సులకు శిక్షణ ఇవ్వడానికి ఈ విధానం దోహదం చేస్తుంది.

అభిజ్ఞా అభ్యాసం యొక్క ఆరోగ్యకరమైన వాతావరణం పిల్లల మేధో సామర్థ్యాన్ని నిర్ణయించే పారామీటర్‌గా కాకుండా సంపాదించిన జ్ఞానాన్ని నిర్ధారించే ప్రక్రియగా పరీక్షలు, మూల్యాంకనాన్ని చేస్తుంది. పరీక్షలను డూ ఆర్ డై అనే పరిస్థితిగా చూడకుండా ప్రశాంతమైన మనసుతో చేరుకోవాల్సిన పండుగలా చూడాలి.

వైఫల్యం అనేది ఒక సంఘటన, ఒక వ్యక్తి కాదు" అని సరిగ్గా చెప్పారు. పిల్లలపై ట్యాగ్ చేయడానికి, ప్రశాంతమైన మనస్సుతో సంప్రదించినప్పుడు ఫలితం చివరికి సానుకూలంగా మారుతుంది.

విద్యతో పాటు, స్వీయ సంరక్షణ రంగంలో కూడా ప్రయత్నాలు చేయాలి. శారీరక శ్రమకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి. యోగా, ఏకాగ్రత, మానసిక ప్రశాంతతకు దోహదపడుతుంది. క్రీడలు జట్టు ఆటల స్ఫూర్తిని అలాగే శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో సహాయపడతాయి. సంగీతం, నృత్యం, సంగీతం, రచన వంటి సాంస్కృతిక కార్యకలాపాలు ఉత్సుకత సృజనాత్మకతను సృష్టిస్తాయి. సంపూర్ణ దృష్టి అభ్యాసం, క్రీడాస్ఫూర్తి, సాంస్కృతిక కార్యకలాపాల పనిని ఒక చోట చేర్చగలదు.

సంప్రదాయ విద్యా వ్యవస్థను సవాలు చేస్తోంది. పరీక్షపై చర్చ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా, "జ్ఞానం మీకు ఇప్పటికే తెలిసిన విషయాలకే పరిమితమైంది. కానీ సృజనాత్మకత మిమ్మల్ని జ్ఞానం కంటే పెద్ద కాన్వాస్‌లోకి తీసుకు వెళుతుంది. సృజనాత్మకత మిమ్మల్ని ఇంతకు ముందు ఎవరూ చేయని కొత్త ప్రాంతాలకు తీసుకెళ్లగలదు. పరీక్షపై చర్చను రాబోయే పరీక్షలలో ఉత్సాహంతో పరీక్షల పండుగగా జరుపుకుందాం.

## నవ జీవన ప్రవంతిలా..!

రాలిపడ్డ ఒక్కోచుక్కకు ఒక్కో చరిత
కనురెప్పల్లో దాగనన్న కన్నీటిఊటకు నిశీధే పెన్నిధై
ఓదార్చిన సందర్భాలెన్నో
మూటకట్టుకున్న వేతలకథలన్నీ
సంతోషాలను పూసిన సాక్ష్యాలెన్నో
కన్నీరొలికినా పన్నీరొలికినా..
సాగాలి మనం...నవ జీవన ప్రవంతిలా!

ఎదురైన ఏ సంఘటనైనా
ఆహ్వానించాలి
అనుకూలంగా ...పరిస్థితుల కాగితంపై
చిత్రించుకోగలగాలి
నమ్మకాన్ని తోడుగా పెట్టుకొని
సంకల్పాన్ని తెడ్డుగా మలచుకొని
పయనించాలి...జీవన నావపై నవ్యంగా!

మనకంటూ ..
కొన్ని ఆత్మీయపదాలు లిఖించుకోవాలి
పరులతో సఖ్యత పంచుకుంటూ..
బంధాలకు భాష్యం చెప్పుకోవాలి
సహనం కోల్పోని జీవన వాక్యమై
జగతిపొత్తంలో శాశ్వతమవ్వాలి.



-అయిత అనిత
సెల్: 89853 48424

## పూల గర్వం (కథ)

ఒక పూల తోటలో పువ్వులన్నింటి సమావేశం జరుగుతున్నది. అన్నింటిలోకి ఏ పువ్వు గొప్పది అన్న చర్చ వచ్చింది. అప్పుడు మల్లెపువ్వు "నా ఆయుషు తక్కువైనా తెల్లగా నిగనిగలాడుతాను .నేను మంచి సువాసనను ఇస్తాను .వేసవిలో అందరూ ఒక్కపూటకు కుతకుతలాడుతూ ఉడుకుతుంటే నేను మాత్రం ఉత్సాహంతో మెరిసిపోతాను "అని అంది. వెంటనే గులాబీ "అబ్బో !పెద్దగా కోతలు కోయకు. ఒక్క రంగుతోనే నీవు ఇంత వయ్యారాలు పోతే మేము ఎన్ని రంగుల్లోనో కనువిందు చేస్తున్నాము .మేము కూడా సువాసనను పంచుతాం లే !మాకు నీ కన్నా ఆయుష్షు కూడా ఎక్కువే !మానవులు మా ప్రదర్శన కూడా ఏర్పాటు చేస్తారు తెలుసా! మేమే గొప్ప" అని అంది. అది విన్న చేమంతి "మమ్మల్ని స్త్రీలు కూడా ఇష్టపడతారు. పచ్చగా, తెల్లగా మేము కూడా అందంగానే ఉంటాం. మేమే గొప్ప" అని అంది. బంతిపూవు మాట్లాడుతూ "మేమంటే రైతులకు చాలా ఇష్టం .వారి పొలాల్లో మమ్మల్ని పొలం గట్టు పైన పెట్టి భూమిని పూజిస్తారు .నేలతల్లిని నమ్మి పది మందికి అన్నం పెడుతున్న రైతు మెచ్చే జన్మ మాది .మేము కూడా రంగుల్లోనే ఉంటాం "అని అన్నాయి. అప్పుడు సంపెంగ పువ్వు "మీ అందరూ తుమ్మెద చేత ఎంగిలి చేయబడినవారే .నేను మాత్రం దానిచే ఎంగిలి కాలేదు. కనుక నేనే గొప్ప "అని అంది. పారిజాతం మాట్లాడుతూ "స్వర్గంలో నుండి భూలోకానికి వచ్చిన నేను సువాసనను వెదజల్లుతాను. పైకి తెల్లగా , ఎర్రగా కనబడ్డ నేను చూడడానికి చిన్నగా ఉన్నా చాలా దూరం వరకు నా సువాసనను వెదజల్లుతాను. మీరు ఎవరైనా స్వర్గం నుండి వచ్చారా చెప్పండి? ఇంద్రుని నందన ఉద్యానవనంలో విరబూసిన పారిజాతాన్ని నేను" అని అంది. అది విన్న మిగతా పూలన్నీ తలదించుకున్నాయి. ఇలా పూలన్నీ తమ తమ గొప్ప తనాన్ని చెప్పుకోవడం, వాటి మాటల యుద్ధాన్ని పూలను తెంపుటకు వచ్చిన తోటమాలి తాత విన్నాడు.ఆ తోటను పెంచి పోషిస్తున్నది అతడే.

ఆ తోటమాలి తాత వాటితో "ఓ పువ్వులారా! మీరు ఇలా ఎవరి గొప్పతనం గురించి వారు చెప్పుకోకండి. మిమ్మల్ని మరొకరు పొగడితేనే మీకు గౌరవం. అంతేతప్ప ఎవరికి వారే నేను గొప్ప అని అంటే సరిపోదు. నిజానికి మీరందరూ గొప్పవారే .ఎవరి గొప్పతనం వారిదే! మీ అందరిని ఒక దగ్గరికి చేర్చే ఈ దారం కూడా గొప్పదే. అందరు మీతో కూడిన ఈ దారాన్ని పూలదండగా అందరి మెడలో అలంకరిస్తారు. వారి మెడను అది, దానితో పాటు మీరు ఎక్కుతున్నారంటే అది మీ అందరి గొప్పదనం వల్లనే కదా! ఒక్క పువ్వును ఎవరు మెడలో ధరించరు. మీరందరూ ఉంటేనే ఆ దండకు శోభ .మీలో మీరు తగవులు పెట్టుకోకండి .మీరంతా నావారే. నా దగ్గర ఎంతో ఒద్దికగా మొగ్గ రూపం నుండి పెరుగుతూ ఉన్నవారే !మిమ్మల్ని అందరూ మెచ్చుకుంటారు .మరి నీటిని పోసి మిమ్మల్ని కన్నబిడ్డల వలె పెంచిన నన్ను ఏ ఒక్కరూ కీర్తింపరు. అయినా నేను బాధపడుతున్నానా! లేదే !మనం ఇతరులకు ఏదో విధంగా మేలు చేయాలి .మీరు మొక్కలపై అందంగా కనిపించాలి. ఒకవేళ మిమ్మల్ని తెంపినా ఇతరులకు ఉపయోగపడాలి. అందరి మేలుకొరకే మనం జన్మించాం. ఇతరులకు అందంగా కనిపించి వారికి ఏదో విధంగా ఉపయోగపడండి. అందుకు నేను కూడా మీకు సహకరిస్తాను. మిమ్మల్ని సేవించడం వల్ల నా జన్మ చరితార్థకమవుతుంది .అందుకే ఆ దేవుడు మిమ్మల్ని అందంగా పుట్టించాడు. కొన్నింటికి రకరకాల రంగులను ఇచ్చాడు. నాకు మిమ్మల్ని పెంచి పోషించే బాధ్యతను ఇచ్చాడు. వాటిని సార్థకం చేసుకోండి "అని అన్నాడు.

ఆ తోటమాలి మాటలు విన్న పూలు తమకు క్షమించమని పలికి" ఓ తాతా! మా అందరిని పోట్లాడుకోకుండా కలిపి ఉంచుతున్నావు.. .ఇకముందు మేము పోట్లాడము..ఆ దారంతో కలిసి ఉండటం ద్వారా దానితో పాటు మాకు కీర్తి కలుగుతున్నది. నీకు ఇదే మా వందనాలు" అని అన్నాయి. వాటి మాటలకు తాతతో పాటు అతని చేతిలో ఉన్న దారం కూడా ఎంతో సంతోషించింది.



-సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
9908554535

# అందరినీ అబ్బురపరిచే "సాఫ్ట్‌వేర్ నానీలు"...!

పుస్తక సమీక్ష







**"రోజు కూలీకి ఎక్కువ**
**వెట్టి చాకిరీకి తక్కువ**
**ఇదండీ**
**సాఫ్ట్‌వేర్ ప్రపంచం"** అంటూ యువ కవి కుడికాల వంశీధర్ నానీల్లో సాఫ్ట్‌వేర్ సమాచారాన్ని నిక్షిప్తం చేశారు. లోగడ **'నానీల వసంతం'** పేరుతో నానీల సంపుటిని వెలువరించి కవిగా తమకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని పదిలపరుచుకున్న వంశీధర్ వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రవృత్తి పరంగా రచనా వ్యాసంగాన్ని ఎంపిక చేసుకుని కవిత్వ సృజనలో మంచి పట్టును సాధించారు. నానీల ప్రక్రియను సుసంపన్నం చేస్తూ, ఓ కొత్త ప్రయోగానికి తెరలేపుతూ.. ఇంజనీర్ వృత్తిపరంగా కవి తాను పొందిన అనుభవాలను.. అనుభూతులను.. పడే సంఘర్షణలను.. తన నైపుణ్యాన్ని జోడించి "సాఫ్ట్‌వేర్" నానీలకు జీవం పోశారు. సాఫ్ట్‌వేర్ నానీల్లో విజ్ఞానం, తాత్త్వికత, మానవీయతలను అడుగడు గునా చూస్తాం.. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రభవించే ఏ ఆవిష్కరణైనా మానవాభ్యుదయానికే పాటుపడాలన్న ఆకాంక్ష బలంగా ఉన్న కవి వంశీధర్ సాఫ్ట్‌వేర్ రంగం యొక్క ప్రాశస్త్యాన్ని తమ నానీల్లో పొందుపరిచారు.

శాస్త్ర సాంకేతికత మన జీవితాల్లో ఎలా భాగమైపోయిందో, తెలియజెబుతూ రాసిన నానీలు ఆలోచనాత్మకంగా ఉన్నాయి. ఆధునిక కాలంలో సాంకేతికతను ఎలా బానిసలయ్యామో వివరించే ప్రయత్నం చేశారు.

నానీల్లో కంప్యూటర్‌కు సంబంధించిన అనేక అంశాలను సంబంధిత పారిభాషిక పదాలతో ఆవిష్కరించిన తీరు అభినందనీయంగా ఉంది. చాలా చోట్ల సాంకేతిక పదాలకు అవసరమయ్యే పాత పీఠికలు యిచ్చి సులభంగా పాఠకులు చదివేందుకు.. అవగాహన చేసుకునేందుకు వీలు కల్పించడం విశేషం..

అందరినీ అబ్బురపరిచే విధంగా నానీలను రాసిన వంశీధర్ ఎంతో శ్రమకోర్చి, అధ్యయనం చేసే కంప్యూటర్ సంబంధ సమా చారాన్ని పొందుపరిచారు. కేవలం సాంకేతిక సమాచారమే కాదు.. ఆ సమాచా రాన్ని కవితామయం చేసి తన కవితా ప్రతిభను చాటుకు న్నారు. చక్కని ముఖచిత్రంతో పాటు నానీలకను గుణంగా చిత్రాలను గీసిన కవి వంశీ ధర్ నేర్పరితనాన్ని ప్రశంసించకుండా ఉండలేము.

ఆచార్య ఎన్.గోపిగారు ఏ క్షణాన నానీల ప్రక్రియను సాహితీ లోకానికి పరిచయం చేశారోగానీ.. అనేక మంది వర్ధమానులు.. ప్రవర్ధమానులు.. నానీల ప్రక్రియను సుసంపన్నం చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు. కాలానికి ఎదురొడ్డి నానీలు నిరాటంకంగా ఆదరింపబడటం స్వాగతించదగింది. నిజంగా నానీలు రాయడం అంత సులభమేమీ కాదు. ఉత్కటమైన భావావేశం.. భావుకత ఉంటే తప్ప నానీలు రాయలేము. ఈ క్రమంలోనే చక్కని భావుకతను సొంతం చేసుకున్న వంశీధర్ ఇందలి నానీల్లో చిక్కని కవిత్వాన్ని పండించా రు. ఆయన కవిత్వంలో ఆచార్య గోపిగారన్నట్లు.. నేగెటివ్ పాజిటివ్ అంశాల మధ్య దోబూచులాట కనిపిస్తుంది. అయితే వంశీధర్ జీవితానికే పెద్దపీట వేస్తూ రాసిన ఇందలి నానీలు కవిత్వంతో పాటు గొప్ప సందేశాన్ని మోసుకొచ్చాయి. తాత్త్విక తిలకాన్ని అద్దుకుని ముస్తాబై వచ్చిన ఇందలినానీలు కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు.. సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న వ్యకుల జీవితాలను తెలియజెబుతాయి. వారిపై సహజంగా సమాజంలో ఉన్న అపోహలను నివృత్తి చేస్తాయి.

**భావాన్ని పలికించలేని**
**కవిత్వం**
**పని చేయని**
**సాఫ్ట్‌వేర్‌లాంటిదే** అంటూ రాసిన నానీని ఎంతైనా విశ్లేషించు కోవచ్చు.

**ఎందుకు ఫోన్ చేశానో**
**మరిచిపోయా**
**అవును**
**ఇదంతా రింగ్‌టోన్ మాయ'**
అంటూ చమత్కరించారు.

**అంతర్జాలం**
**ఒక ప్రియనేస్తం**
**అదుపు తప్పిందా**
**అదే భస్మాసుర హస్తం** అంటూ హెచ్చరించారు.

**ట్విట్టర్‌లో**
**పిచ్చికూతలు కనిపెట్టిందేమో**
**పిచ్చుక**
**అలిగి వెళ్ళి పోయిందంటూ..**
సాంకేతికత కారణంగా కనుమరుగవుతున్న పిచ్చుకలను కవితాత్మకంగా ప్రస్తావించడంలో కవి వంశీధర్ సఫలీకృతులైనారు.

**పనివానొస్తే**
**విచ్చుకుంటుంది**
**గొడుగు కాదు**
**ల్యాప్‌టాప్ బుడుగు** అంటూ రాసిన నానీ బాగుంది.

సాఫ్ట్‌వేర్లు చాలా మంది అమెరికా బాటపట్టడం పట్ల వంశీధర్ ఓ నానీని ఇలా రూపొందించారు.

**కీ బోర్డుపై**
**డాలర్ గుర్తు!**
**బహుశా అది చూశాక**
**ఖాయమైంది అమెరికా బెర్తు"**
అని అనడం కవి యొక్క కలం బలాన్ని సూచిస్తోంది.

ఇంకొక నానీలో
**నిజమే**
**ల్యాప్‌టాప్‌తో మాకు పీటముడి**
**శ్రమేకదా**
**మా పెట్టుబడి** అని చెప్పడం బాగుంది.

చాలా మందికి సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అంటే ఏమిటో తెలియని వారికి ఈ క్రిందినానీ ద్వారా వివరించారు.

**హార్డ్‌వేర్ అంటే**
**కనిపించే దేహం**
**సాఫ్ట్‌వేర్ అంటే**
**పని చేసే మంత్రం** అని చెప్పడం బాగుంది.

ఇంకో నానీలో..
**హార్డ్‌వేరంటే**
**ఎన్నో లోహాల దేహం**
**సాఫ్ట్‌వేరంటే**
**ఘటనా ఘటనల నిలయం**
అంటూ విడమరిచి తెలియజెప్పారు.

**హార్డ్‌వేర్/అద్భుతదీపమే/ సాఫ్ట్‌వేర్/ మనకోసం పనిచేసే భూతమని** మరో నానీలు పేర్కొన్నారు.

**బోడుప్పల్‌లో నెలవు**
**మాధాపూర్‌లో కొలువు**
**మెట్రోతో అయ్యింది**
**కాస్త సులువు"** అంటూ తమ అనుభవాన్ని అందంగా ఈనానీలో బంధించారు.

కంప్యూటర్‌లు వచ్చాక.. కాగితం, పెన్నులకు చాలావరకు పని లేకుండా పోయింది. ఇదే విషయాన్ని ఓ నానీలో ఇలా ప్రస్తావించారు.

**కవిత్వం**
**ఎప్పుడైనా వ్రాసుకోవచ్చు**
**కంప్యూటరే**
**నాకు కలం-కాగితం** అంటారు. నిజమే కదా!

**అరచేతిలో చరవాణి**
**గూగులేమో గుప్పిట్లో**
**వేళాపాళా లేదు**
**ఇప్పట్లో!** అంటూ నడుస్తున్న చరిత్రకు అద్దం పట్టారు.

**కీ బోర్డుపై**
**కొన్నే అక్షరాలు**
**తెరపై**
**ఎన్నెన్నో అద్భుతాలు** అంటూ చమత్కరించారు. వాస్తవమే కదా!

**కలువ కాదు**
**కమలం కాదు**
**పగలూరాత్రే**
**విచ్చుకుంటుంది ల్యాప్‌టాప్**
అంటూ రాసిన నానీలో వంశీధర్ తమ భావుకతను ప్రదర్శించారు.

**అన్నీ దాచుకునే**
**మనసే డిస్క్**
**సమయానికి**
**గుర్తు రాకుంటే రిస్క్** అని మరో నానీ ద్వారా వాస్తవాన్ని తెలియజేశారు.

**సి.డి.**
**ఇరుక్కుపోయింది!**
**భావాన్ని పట్టుకుని**
**కవి మనస్సులా!** అంటూ రాసిన కవితలో కవి ప్రకటించిన అంశం చక్కగా ఒదిగిపోయింది.

సాఫ్ట్‌వేర్‌ల జీవితాలను, జీతాలను ఆవిష్కరిస్తూ రాసిన నానీలూ ఈ సంపుటిలో ఉన్నాయి.

ఇలా ఈ పుస్తకంలోని ఎన్నో నానీలు ఉదహరించడానికి యోగ్యంగా ఉన్నాయి. ఈనానీల సంపుటి కంప్యూటర్‌పై సంకేతిక పరిజ్ఞానాన్ని అందజేయడమే గాక..ఆధునిక పరికరాల వల్ల ఒనగూరే ప్రయోజనాల తో పాటు.. అనర్థాలను తెలిసేలా ఉంది.

అందరినీ ఆకట్టుకునే నానీలను రాసిన కవి కుడికాల వంశీధర్‌కు అభినందనలు తెలియజేద్దాం. పూర్తిస్థాయి వచన కవితా సంపుటితో ఆయన మన ముందుకు రావాలని కోరుకుందాం..

**ప్రతులకు:** కుడికాల వంశీధర్
2-108/7/38/1, ప్లాట్ 38,
బి.యల్.నగర్ స్ట్రీట్ నెం.4
బోడుప్పల్, బంగారు మైసమ్మ టెంపుల్ దగ్గర, హైదరాబాద్,
మేడ్చల్. తెలంగాణ-500 092
సెల్: 9885201600



- దాస్యం సేనాధిపతి
సెల్: 94405 25544

## చల్లని తెల్లని మంచు?

ఆకాశంలో మబ్బుల మహారాజు
విసిరిన పువ్వు వలే తెల్లని తెరలా
చల్లని తెల్లని మంచుగా
చందమామకే ముసుగేసనట్టు
ముచ్చటయినా జాబిలిలో
చల్లని రెయిలో
కురిసే వెన్నెలను అడ్డుకుంటుంది
తెల్లవారు జామున
ఈ చల్లని తెల్లని మంచు?!

ఎదను చేరి వ్యథలు మరిపించి
మనసుకు హాయిని గోల్పుతూ
ఆనందాన్ని పెంచుతుంది
ఆవిలింతలలో పోరాటన్ని పెంచుతుంది
ఆదమర్చి నిద్రించేలా చేస్తుంది
చల్లని తెల్లని మంచు?!

వీధంతా బాణాసంచా పోగలా ఆవరిస్తోంది
వీధి దీపాల వెలుగును మిణుకు మినుకుమనే
ఆకాశపు నక్షత్రాల వలే చూపిస్తుంది
రహదారులపై వాహనాల వేగంను నియంత్రిస్తుంది
నీటి ఏద్దడి ఉన్న పంటలను ఏపుగా పెంచుతుంది
గాలికి అడ్డు నిలిచి చెట్ల ఆకులు అలిగినట్టు చేస్తుంది

ఎంతటి ధీరుడనైనా
వణికి వణికి
హూ.. హూ.. అబ్బో?అనుకుంటూ
దుప్పటి కప్పి ముసుగేసేలా చేస్తుంది
ఆలు మగలను దగ్గర చేస్తుంది
ఉదయాన్నే నోటి నుండి పొగలు కక్కిస్తుంది
తనువులు బిడియంతో బిగిసేలా చేస్తుంది
ప్రతి హృదయాన్ని మబ్బులలో విహరించినట్టు
పులకరింపచేస్తుంది ఈ చల్లని తెల్లని మంచు..!

అల్లరి చేసే వీధి కుక్కలనూ మునగర తీయుస్తుంది
కిచురాళ్ళను సైతం కిక్కురు మనకుండా చేస్తుంది
రోడ్ల పక్కన నిద్రించే అనాదలను చూచిన వారికి
సహాయం చేయాలనే ఆలోచన కలిగిస్తుంది
గగన పక్షులు లేవక
రెక్కలు వాల్చి, రెప్పలార్పేలా చేస్తుంది
చెట్ల కొమ్మ, ఆకుల భుజాలన చేరి
వాటి మెడలు వంచుతుంది
మృదువుగా లోకమంటా అవరిస్తుంది
కదలలేని రూపాలపై చేరి
అలసట తీర్చుకుంటుంది
చివరికి తన రూపాన్ని మార్చుకుని
నిటి బిందువులుగా సూర్య కిరణాలతో మెరుస్తుంది
భానుడి తాపానికి ఆవిరిగా మారి
గగనం చేరుతుంది
అదే చల్లని తెల్లని మంచు?.!



-డా. సుధాకర్ గుమ్మడి
9440125495

## స్మార్ట్ నేస్తమా..!

శరీరంలో మరో అంగమై..
జేబులో దర్జాగా దూరేసి..
పుస్తకాలకే చెదలు పట్టించేసి..
ఉత్తరాల్ని పొట్టన పెట్టుకొంది !

కాలిక్యులేటర్‌ను కాటేసి..
కెమెరాను నోట కరిచేసి..
రిస్ట్ వాచ్‌కు రెస్టు ఇప్పించేసి..
టార్చి లైట్‌ను చీకట్లోకి విసిరింది !

రేడియోను స్వాహా చేసి..
టేప్ రికార్డుకు చాప చుట్టేసి..
టైప్ మిషన్‌కు తుప్పు పట్టించేసి..
ఈ-వేదికలకు నెలవయ్యింది !

సంటోడికి ఆనందాలు పంచేసి..
ముఖ పుస్తక లైక్‌లు కొట్టించేసి..
ప్రేమల్ని మటు మాయం చేసి..
కుటుంబాల్ని విడదీసింది చరవాణి !

సంబంధాల్ని సన్నం చేసి..
స్నేహాన్ని పలుచన పరిచి..
మనశ్శాంతిని హరించేసి..
ఇరుగు పొరుగుల్ని దూరం చేసింది !

జ్ఞాపకశక్తిని బలహీన పరిచి..
పిట్ట గూట్లో ముచ్చట్లు పెట్టేసి..
సమయాన్ని దొంగలా దోచేసి..
మనిషిని పిచ్చోడ్ని చేసింది !

డబ్బుకు దడ పుట్టించి..
నీలి తెరలను చూపించి..
ఏకాగ్రతకు ఎసరు పెట్టి..
వింతలు విడ్డూరాల్ని వడ్డిస్తోంది !

మాటల మూటలు పంచేసి..
ఆన్‌లైన్ దుకాణాలు తెరిచి..
ఏకాంతవాసాల్ని ప్రసాదించి..
ఆరోగ్యాన్ని హరించేస్తోంది !

అరచేతిలో అణుబాంబై...
మనిషిని రోబోగా మార్చేసి..
నవ్వుల్ని నువ్వుల పాలు చేసి..
మిత్రుడిలా శత్రువై తిస్టేసింది !

స్మార్ట్ ఫోన్ ఆత్మ సహచరుడై..
విశ్వాన్ని కుగ్రామంగా మార్చేసి..
మానవాళిని ఏకం చేస్తూ..
సంతోషాల్ని వితరణ చేయాలె !

-డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## నీతి పద్యాలు

యెదుటివాని యొక్క యెదుగుదలను చూసి!
యెడవకు మనసునను ఈర్ష తోడ!!
కష్ట పడిన నీకు కలుగు శుభాలురా!
వినయముగను వినర విన్య మఃర్వ!!

కడుపులోన విషపు కత్తులు దాచిన !
మంచి వాని తీరు మసలు తుండ !!
విషపు పాము కన్న వీడు ప్రమాదంబు !
వినయముగను వినర విన్య మఃర్వ !!

పన్నులన్ని వేసి ప్రభుత మనలపైన!
ఉచిత ఉచిత మంటు ఊడ్చి వేయ!
దేశ మెట్లనుండొ దేవుడెయొరుగును!
వినయముగను వినర విన్య మఃర్వ!!

చదువులన్ని యెంత చదువుకున్నను గాని !
వినయ మేమి లేని విద్య కన్న !!
చదువులేమి రాని చవటే నయము గదా !
వినయముగను వినర విన్య మఃర్వ !!

వడ్ల గింజలన్ని వజ్రములా వుండు!
పొట్టు తీసి వండు పొట్ట నింపు!!
అన్నమేర మనకు ఆది పరబ్రహ్మ !
వినయముగను వినర విన్య మఃర్వ!!

గడియ ఆగ కుండ గడియారము తిరుగు!
నిమిషమైన కాని నిలువ లేదు!!
కాలమెంత విలువొ తెలుసుని మసలుకో!
వినయముగను వినర విన్య మఃర్వ!!

చెంబెడైన చాలు మంచి చెలిమ నీరు!
కడివెడైన నేమి కాల్వ నీరు!!
పిడికెడైన చాలు పీచు యుండూ కూడు !

బండెడైన నేమి బలుపు కూడు!!
కూర్చొని తినగాను కొండ కరుగు రీతి!
తరతరాల ఆస్తి తరుగు త్వరగ!!
కష్ట పడిన చోట నష్టమెరుగమురా!
వినయముగను వినర విన్య మఃర్వ!!

గడుపుతున్న రోజు గమ్యము మనదిరా!
గడిచి పోయిన రోజు గతము గతము!!
రేపు అన్న మాట రేపుర ఆశనూ!
వినయముగను వినర విన్య మఃర్వ!!

తప్పు లేని చోట తలవంచకెప్పుడు!
నమ్మ లేని చోట నడకమాను!!
విలువ లేని చోట నిలువరాదెప్పుడు!
వినయముగను వినర విన్య మఃర్వ!!



-కనకయ్య మల్లముల
9440554042

కాలమ్ నేర్పిన అక్షరాభ్యాసం

# నిలబడు.. పోరాడు..



-మాడభూషి శ్రీధర్
8447651505

2022 కథ, ఇప్పుడది పాతది. ఒక నెలలో అంతా మారిపోయింది, 2023 ఫిబ్రవరిలో పూర్తిగా కథ మారిపోయింది. ఇప్పుడు కథనాలు వేరు. దాదాపు వందేళ్ల పాటు జీవితాలతో ముడిపడి ఉన్నది ఒకే ఒక్క మనిషి – అమ్మ. ఆమె పేరు రంగనాయకమ్మ అని కూడా చాలా మందికి తెలియదు. ఆమె అందరికీ తెలిసిన వ్యక్తి అమ్మ. అధికమాసాలు లెక్కిస్తే అమ్మ దాదాపు నూరేళ్లు నిండి బ్రతికి బ్రతికించింది.

ఇవ్వాళ్టికి రెండేళ్లు గడిచిపోయింది. అప్పుడు 90 ఏళ్ల మా అమ్మ, 85 ఏళ్లున్న మామయ్య కలిసిన కల యిక మరిచిపోలేము. తన తమ్ముడు బాబుతో అమ్మ పాతకాలం విషయం ఒకటి జ్ఞాపకం గురించి విచిత్ర కథ ఇది.

...

మా అమ్మ, తమ్ముడు, అక్కయ్య ఆ ముగ్గురు (హైదరాబాద్, చార్మినార్ నవిూపాన) చంద్రాయణ గుట్టలో హాయిగా జీవితం సాగుతుం డేది. తమ్ముడిని 'బాబు' అని పిలిచేది, అమ్మ.

ఉన్నట్టుండి మంచం దిగి, సంచి వేసుకుని ఇంటి బయటకు నడుస్తు న్నది. అమ్మను, తమ్ముడిని అక్కను కలువడానికి వెళుతున్నానని అనుకుం టున్నది. మనవరాలు అడిగింది.. "తాతమ్మ ఇంటి బయటకు నడుస్తు న్నది. తాతమ్మ వెళ్లిపోతున్నదక్కా" అంటూ వేగంగా వచ్చేసి మళ్లీ, "తాతమ్మ ఎక్కడికి పోతున్నావే"

తాతమ్మ అడిగింది "ఇంటికి వెళుతున్నానే. మా అమ్మ పిలుస్తు న్నది. అక్కడ అక్క, బాబు, మాతో వస్తున్నాడు. మాట్లాడు కోవాలె." మనవరాలు ప్రశ్నిస్తూ.. "హయ్యో ఎక్కడున్నావు నువ్వు. వెనుక నాటి రోజుల్లో లేవే. బాగనే ఉంది".

తాతమ్మ మళ్లీ అన్నది: "అదేం కాదు. మా అమ్మ పిలుస్తున్నది." మనవరాలు మరోసారి చెప్పింది.. "హయ్యో? తాతమ్మ మీ అమ్మ ఇప్పుడు లేనే లేదు. ఎప్పుడో పోయిందే"

ఇంకా మాట పూర్తి కాకముందే మనవరాలును ఛళ్న చెంపదెబ్బ కొట్టింది. చెంప వాచి పోయింది.

తాతమ్మ కోప్పడుతూ అడిగింది "ఏమే నా కన్నతల్లిని పోయిందం టావా".

అమ్మను జాగ్రత్తగా మంచానికి చేర్చారు.

...

అప్పుడే ఈ కాలెండర్ మారింది. జనవరి 2023 తెల్లవారు జామున 28వ తేదీ ఈ కథ ఏడాది కిందట అమ్మకు గుర్తొచ్చిన ఘటన ఇది.

## అమ్మ స్థిత ప్రజ్ఞురాలు

అమ్మకు.. ముగ్గురు సంతానం. మా అన్నయ్య, నేనూ (కేశవ్), చెల్లి.

అమ్మ.. ఒక పెద్ద చెట్టు. 92 ఏళ్లున్న నీడిచ్చే, వెచ్చదనం ఇచ్చే, ఆప్యాయతకు పెద్ద చెట్టు. మంచి ఫలాలు పండుతాయి. నాకు, అన్నకు, చెల్లికి, కోడళ్లు, మనవలు, మనవ రాళ్లు, అందరికీ ప్రేమను పంచే పచ్చని చెట్టు.

అమ్మకు ఇప్పుడు ఏ అవసరమూ లేదు. జ్ఞానంతో అసలే అవసరమే లేదు. ఆనందిని.

అమ్మకు తను 66 సంవత్సరాలున్న కొడుకునని కూడా తెలియదు. జ్ఞాపకం రావడం లేదు. విచిత్రం. తుంటి ఎముక విరిగిందని, ఆ దెబ్బలు, బాధలు ఆమెకు తెలియదు. ఆపరేషన్లు చేసారని తెలియదు. తుంటి ఎముకని అతికించి, విరిచి, కొన్ని తీసేసి, మరి కొత్త నట్లు ఇనుపముక్కలతో బిగించారు. ఆ కాలు వల్ల ఈ కొత్త అతుకులతో నిలువగలిగింది, అయినా తెలియదు. అంత ఆలోచనే లేదు. ఆ అవసరమే లేదు. దీన్ని హాయి అనాలో లేదో కాకపోతే మరేమని అనాలి. మరిచిపోయిందా, బాధంతా తెలియకుండా భరించిన **అమ్మ స్థిత ప్రజ్ఞురాలు కదా?**

అమ్మకు 92 సంవత్సరాలని ఆ జ్ఞాపకాలు కరిగిపోతున్నాయి. శ్రీకృష్ణుడు పుట్టిన అష్టమికి ఒక రోజు ముందు అమ్మగారు పుట్టినారు. గోకుల అష్టమి ముందు రోజును అమ్మ పుట్టినరోజు అని గోకుల సప్తమి అని అంటూ ఉంటాను, సులువుగా గుర్తుంటుందని. ఇప్పుడు ఏమీ పూర్తిగా జ్ఞాపకం లేదు. కనుక అమ్మ ఇప్పుడొక యోగిని. మౌని, హాయిగా ఆనందంగా అమ్మ నవ్వుకో కలిగిన యోగిని, ఆనందిని అమ్మ. జ్ఞాన రాహిత్యాన్ని ఆమె ప్రస్తుతం ఆనందిస్తున్నది ఆ కొత్త అనుభూతులను అనుభవిస్తున్న ఆనందిని.

మా అమ్మ. ఎన్నో కష్టాలు భరించింది.

అయిదుగురు అన్నదమ్ములు కలిసి ఉండేవారు. పెదనాన్నగారు సంగీతం పాఠాలు నేర్పేవారు. నాన్నగారు ఆంధ్రపత్రిక ఏజెన్సీకి పనిచేసేవారు. తన మూడో సోదరుడు నాన్నకు సాయంచేసేవారు.



ఇద్దరు తమ్ముళ్లు చదువుకునేవారు.

## సైకిల్ తొక్కడమే జీవితం

ఆంధ్రపత్రికలు 1200 కాపీలు అమ్మేవారు నాన్నగారు. సైకిల్ కు కట్టుకుని తెల్లవారుజామున ప్రతి ఇంటికి దినపత్రికను విసిరేవారు. రోజూ కొనుక్కునే వారు, నెలరోజుల తరువాత డబ్బు ఇస్తారు. కొందరు ఎగవేసేవారు. చందాలు వసూలై వస్తే గిస్తే డబ్బులో అయిదుగురి కుటుంబం బ్రతకాలి.

నాన్నగారు ఆవిధంగా మొదట అంది వచ్చే వంద రూపాయలను ముందు తన తమ్ముడికి (చిన్నాయినకు) పంపాలి. అమ్మ (అంటే అమ్మ అక్క) అమ్మ, ముగ్గురు తోడికోడళ్లు (చెల్లెలు) సామగ్రి వచ్చేకోసం ఎదురుచూస్తూ ఉంటారు. అందాకా వంటింటి పొయ్యిలో పిల్లి లేవదు. మా పెద్దన్నయ్య, అన్నయ్య ఇద్దరూ కలిసి రోజూ పప్పు ఉప్పులు పొట్లాలు సిద్ధం చెయ్యాలి. నాన్నగారు పైసలు ఇస్తే, కిరాణ సరుకు కొనుక్కొంటేనే పప్పులు ఉప్పులు తరువాత వండుకోవడం ప్రారంభం.

నా నాన్నగారు తెల్లవారజామున నాలుగింటికి వరంగల్లు రైల్వేస్టేషన్ కి వచ్చే మద్రాస్ ఎడిషన్ పత్రికల కట్టలు విసిరేసి వెళ్లిపోయేవాడు. అందులో విజయవాడ నుంచి చేరిన పత్రికల కట్టలను నాన్న వెతుక్కో వాలి. స్టేషన్ బయట చీకటిలో ఆ కట్టలలో కొన్ని కరపత్రాలు కనపడేవి. వెల్లడిచేయడానికి ప్రభువులకు వీల్లేని పోరాడే అంశాలు ఉండేవి. నిజాం ప్రభుత్వం పైన జనం పోరాడే వాళ్లు. పత్రికల కట్టలలో మధ్యలో అవి కనబడకుండా కాపాడేవాళ్లు. నిజాం పోలీసులు, బ్రిటిష్ ఆంగ్లేయ పాలకుల పోలీసులకు దొరికితే చంపేయడమే కాక ఇంకేమిటి?

పత్రికలు నడుపుకుంటూ, సైకిల్ తొక్కుకోవలసిందే. నా చిన్నప్పుడు సైకిల్ తొక్కడమే జీవితం. నాన్నకు కడుపులో విపరీతంగా నొప్పి వచ్చేది. కడుపు పట్టుకుని పక్క అరుగుమీద పడి నొప్పి ఆగేదాక నిలబడేది. నొప్పి తగ్గిన తరువాత కాస్సేపు సైకిల్ నడిపేది.నాన్నను తలుచుకోగానే నాకు కళ్లు పొంగేవి.

తరువాత ఏజన్సీతో పాటు వారపత్రిక నడపడం మొదలు పెట్టారు. 22 ఏళ్లు తరువాత దినపత్రికగా మార్చారు. పొద్దున 9 నుంచి రాత్రి 11 గంటలదాకా, చాలాసార్లు అర్ధరాత్రి దాకా పనిచేసుకునే వారు నాన్న. పత్రికలు నడపడం కష్టం అయ్యింది. ఆ పని అంత సులువు కాదు, ఎన్నడూ లాభం అని లెక్కించేదే లేదు. వారపత్రిక కాదు పెళ్లి పత్రికలు ప్రింట్ చేస్తేనే బాగుండేది, అని ఇతర బంధువులు అనేవారు నాన్నగారితో. పత్రిక వ్యాసాలు, రచించి, ప్రచురించి అందరితో అద్భుతంగా పత్రికను నడిపించే శక్తి తనకే తెలుసునని అనుకునేవాడు. అంతకు ముందు అనేకానేక పనులు చేసుకుంటే తప్పగాని జీవిక సాగి ఉండేది కాదు.

రచయిత గా పాత్రికేయుడిగా, స్వాతంత్ర్య సమర వీరుడని ప్రభుత్వం గుర్తించింది.

చాలిచాలని జీవనం, అమ్మకు, నాన్నకు రకరకాల ఇంటి కష్టాలు.

చిన్న పత్రికల ప్రింట్ కష్టాలు నాన్నకు. ఇద్దరూ కష్టజీవులు.

## నాన్న గుండె అలిసి ఆగింది.

నాన్న గుండె అలిసిపోయి ఆగింది, 70 సంవత్సరాలు పని చేసిన తరువాత. అంతకు ముందు పత్రికకూడా ఆగిపోయింది. నాన్నవెళ్లిపోయి ముప్ఫయ్ ఏళ్లు గడిచాయి.

ఒక్కోసారి శాపమో అంటే, మరోసారి కాదనే వారు. నేను ఎప్పుడూ ఆలోచించే వాడిని. వరమా శాపమా? అని మా నాన్న మధ్య మధ్య అంటూ ఉండేవాడు నాన్న లేకుండా దాదాపు 28 సంవత్సరాలు. మా నాన్నగారు పరమపదించడానికి ముందు ఆమెకు అన్నీ తెలుసు, అందుకే బాధపడింది ఆ కష్టాలకు.

ఇక్కడ...

అక్కడ వార్ధక్యం, జ్ఞాపకాలు మరిచిపోతున్న మా అమ్మ.

ఇక్కడ తనకు ఏ హాస్పటల్ లో కూడా తెలియదు. ఎవరు డాక్టరో తెలియదు. ఏం చేస్తున్నారో తెలియదు. పొమ్మంటే పోతాను లేకుంటే లేదు. అమ్మ కుమారుని జీవనంలో ఓ నెల, లేదా రెండు నెలలు కాలం ఆగిపోయినట్టు పోయింది. నిజానికి ఏదో కొంపలు మునిగినట్టు అమ్మకు తెలియదు. కాని ఇప్పుడు కల్యాణికి కాలం ఆగిపోలేదు. కష్టమైనా కాదన్నా కాలాన్ని నడిపించక తప్పదు. ఆమెకు సాధ్యమా?

ఎన్నేళ్లు, పుట్టి పెరిగి, పెరుగుతూ, ఇద్దరు కొడుకులని కూతురిని పెంచి, పెద్దవారైన, పిల్లల్ని మనవల్ని పెంచిన ఆ తల్లి, అమ్మ ఒక యోగిని, .....ఆమె ఆ ఆనందిని ఆ అమ్మ.

ఎంత హాయి. హాయి అనాలా లేక బాధలా? తెలియకపోవడం ఎంత హాయి అనాలా లేక బాధని అందామా? మా నాన్నగారు పరమపదించడానికి కు ముందు ఆమెకు అన్నీ తెలుసు, అందుకే బాధపడింది ఆ కష్టాలకు. మా నాన్న మధ్య మధ్య అంటూ ఉండేవాడు... జ్ఞాపకం నాకు శాపమో, వరమో గుర్తుంచుకోవడం నాకు వరమా.

## అది 2022 ఏప్రిల్ 24 స్తంభించిన జీవితం

నాకు స్ట్రోక్ వల్ల గుర్తురావడం లేదు. ఆర్నెల్ల తరువాత కొన్ని విషయాలు గుర్తొస్తున్నాయి. 92 ఏళ్ల వయసు వల్ల అమ్మ చాలా మరిచిపోతున్నది.

ఓ సాయంత్రం ప్రసంగం తరువాత మరిచిపోవడం ప్రారంభమైంది, తెలియకపోడం మొదలైంది. హైదరాబాద్ లో ఒక సాహిత్య కార్యక్రమం. నా చిన్ననాటి మిత్రుడి తమ్ముడు తన అనుభవాలు వివరించుకున్న, విరచించిన పుస్తకాన్ని గురించి కొన్ని మాటలు చెప్పుకునే అవకాశం. స్వయంగా బతుకు పోరాడిన జీవి అని మిత్రుడు ద్వారా తెలుసుకుని, పుస్తక ఆవిష్కరణ సభకు వెళ్ళాను. విద్వాంసులు ప్రసంగించారు. నేనూ మాట్లాడాను. ఒకరు ఫోన్ నెంబర్ అడిగారు. చెప్పలేకపోతున్నాను. కల్యాణిని అడిగి నా నెంబర్ చెప్పమన్నాను. ఇంటికి చేర్చారు. కాని నాకేమీ తెలియదు. ఏదైనా కానీ అని కల్యాణి తన కొడుకుని తీసుకుని ఆరుగంటలకు న్యూరాలజీ యువ వైద్యుడు సాయి కల్యాణ్ కి ఫోన్ చేస్తే అందుకున్నాడు. నాకు దేవుడే. వెంటనే ఫోన్ లోనే ఎమ్మార్ ఐ చేయించమన్నారు. కిమ్స్– కృష్ణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పంపించారు. స్ట్రోక్ వచ్చింది. నా కొడుకు ఏడుస్తున్నాడు. తట్టుకోలేక పోయేవాడు. కాని కల్యాణి ధైర్యం ఇచ్చింది. కొడుకు నిలదొక్కుకోవాల్సిందని చెప్పింది. అదే నీ కర్తవ్యం" అని చెప్పింది. కొడుకు పడిపోకుండా నన్ను పట్టుకున్నారు. ఎవరూ ఆపలేక పోతున్నారు. స్కాన్ చేయించడానికి సాధ్యం కావడం లేదు. కళ్లు ముందున్నా చూడడం లేదు. నొప్పులు, కష్టాలు, దెబ్బలు తెలియదు. ఇంజక్షన్లు తెలియదు. కడుపులో సూదులు పొడిచారని తెలియదు. కాస్సేపు కాళ్లు పడిపోవడం, వంకరం అవడం అమ్మకి తన కొడుకు (కేశవ్) అని



ఇప్పుడు తెలియదు. నాకు ఏమీ తెలియడం లేదు. జీవితంలో నాలుగు నెలల రోజులు శూన్యం. కడుపు లో గుచ్చినది ఏమిటో, ఎక్కడుందో. ఏం చేసారో, చేయలేదో? హాస్పిటల్, డాక్టర్లు,



మందులు తెలియదు.

పెరుమాళ్ల (పూజగది) ముందుకు వెళితే ఏం చేయాలి? భగవంతుడు ముందు నిలబడ్డాను. ఏం చేయాలక్కడ? దేవుడు తెలియదు. ఆరాధన తెలియదు. అడియేన్ అంటూ సాలంగ్రామ ముందు భక్తితో మొక్కి నమస్కరించవలసిన నేను, పిచ్చిగా చూస్తున్నాను. కాస్సేపయిన తరువాత సాపాటు, అదే భోజనం చేద్దాం రండి అంది. ఏమిటా పని? అదేమటని కూడా తెలియదు. అన్నం కావాలని కూడా అనడం రావడం లేదు. 'అన్నం కావాలని కూడా అడగకపోతే ఎవ్వడి స్తాడురా నీకు తిండి' అని అమ్మ ఎన్నో సార్లు అనేది.

## మార్పు, ఛేంజ్..

ఈ రెండు మాటలే చదువుల తల్లి వాగ్దేవి నాకు ముందు చెప్పింది. దీపం ఆర్పాలన్నా, దీపాలు వెలిగించాలన్నా అదే మాట అంటే చాలు తీసేయడం. మళ్లీ అదే అంటే వేయడం. తిన్నా, నీళ్ల తాగినా, కడిగినా, వస్త్రాలు ఇచ్చినా, మార్చినా, చేర్చినా, తీర్చినా, తీర్చిదిద్దినా, కళ్లతో చెప్పినా... భార్య అయినా అమ్మ యైనా తానే. నా అమ్మే ఆమే. అన్నీ తనే, అందరితో మాట్లాడాల్సిందే ఆమెనే. మరి నవ్వుతూ ఉండడమే కాక మరేమీ లేదు.

## 'నవనీతం'..

ఇది మూడో మాట. ఈ మాట నాకు ఏమని, తెలుసో, సొంతంగా పుట్టిందో, తెలియదు. అన్నం పెట్టినా అడిగినా అదే మాట. అదే పదం. హర్ష నన్ను చూసి తట్టుకో లేకపోయేవాడు. 'నాన్నను నిలబెట్టే పనిచేయడం తప్ప నీకు మరేమీ లేదు. నిలబడు. పోరాడు. నాన్నకు మళ్లీ జ్ఞాపకాలు తెచ్చుకోవాలి. అదే నీ కర్తవ్యం' అని కల్యాణి ధైర్యం ఇచ్చింది. కొడుకు నిలదొక్కుకోవా ల్సిందే.

## కిమ్స్ జీవనం

హాస్పటల్ కిటికి లో నుంచి చూస్తే, అది ఏమిటో తెలియదు. కిటికి వెనుక 8 అంతస్తులు ఉన్నాయని తెలియదు. అక్కడ (కిమ్స్) కృష్ణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అనే ఒక పెద్ద హస్పటల్ ఉందని నాకు 4 నెలల వరకు తెలియదు. అప్పుడు పడిపోకుండా నన్ను



పట్టుకున్నారు..స్కాన్ చేయించడానికి. బంధువులు మిత్రులు గట్టిగా పట్టుకుంటున్నారు. అసలు స్కాన్ చేయడం సాధ్యమేనా. చాలా సేపు తరువాత చేయగలిగారు. నేను చాలా ఇబ్బందిపడ్డానట. ఆ కష్టాలు వారికే తెలియాలి.

తెలియకపోవడం ఎంతో హాయి కదూ.

విచిత్రం. పెదాలు దాటని భాషలు ఉంటాయని తేలింది.

అంతకుముందు చేసే పూజలు, స్తోత్రాలు ఎక్కడికి పోయాయో. భగవద్గీత అంటే ఏమిటో టివిలో చెప్పే ప్రసంగాలు అర్థం కావడం లేదు. భగవంతుడెవరు? ఓ యాభై పుస్తకాలు రచించానని వారు అంటూ ఉంటే అవునా అంటున్నాను. పెదాలు దాటని అక్షరాలు ఇంకా వెతుక్కుంటు న్నాయి. మెదడులో పలికించే సరస్వతి స్వరం వినపడడం లేదు. మెదడు పనిచేయడం మొదలవుతుందా? రెండు నెలలు దాటిన తరువాత కూడా కొన్ని చిన్న అక్షరాలు కూడా అర్థం కావడం లేదే...

పెద్ద అక్షరాలు ఒకటో రెండో గుర్తొస్తున్నాయి. కాని చదవలేను. చెప్పలేను. తెలిసినా మాట్లాడలేని శక్తి. ఓ నాలుగు నెలల నాటికి మరికొన్ని అక్షరాలు, పలికిన పదాలు. ఓ రోజు పెద్ద డాక్టరుగారు నన్ను చూడడానికి వచ్చినపుడు కల్యాణి నాలుగు విష్ణు సహస్రనామాలు చెప్పి చెప్పించడం చూసి ఆశ్చర్యపోయారు.

'ఇంకేం. వస్తుందిలేండి. విష్ణు సహస్ర నామాలు చేస్తూ ఉండండి, అదే సరైన నేర్చుకునే ప్రయత్నం' అన్నారు.

ఎంత ఆశ్చర్యం. కొన్నిపదాలు సొంతంగా నేనే చెప్పలేను. కాని రికార్డు చెప్పే సహస్ర నామాలు కొన్ని చెప్పగలిగితే అదే ఆశ్చర్యం. కొన్ని నెలల దాకా ధ్వనులు వినలేకపోయాను. చిత్రహింస భరించలేను. కాని హాయిగా సాగే మాయాబజార్, గుండమ్మ కథ, మిస్సమ్మ, విప్రనారాయణ, అప్పుచేసిపప్పు కూడు వంటి సినిమాల చిన్నభాగాలు మాత్రమే కాలక్షేపం.

స్ట్రోక్ అని తేల్చారు. డాక్టర్ లు బతికించారు. నాకు కాళ్లు చేతులు అన్ని అంగాలు మేలుగానే ఉన్నాయి. కాని ఉండవలని ఆలోచనలు పలుకులు, మాటలు, పెదాలు దాటని అక్షరాల వల్ల, మౌని కాకతప్పలేదు. గొంతు విప్పిఅరిచే వీల్లేదు.

రాయడం సాగదు. పాఠాలు, ఉపన్యాసాలు కొన్నాళ్లు మరిచిపోవలసిందే. పత్రికలూ చూడలేను పుస్తకాలు చదవలేను, ఇంకా మరెన్నో పరిమితులు.

ఆ అమ్మకు ఇతడు తన కన్నకొడుకు అని, ఓ రెండు మూడు నెలల నుంచి అమ్మవలెనే కొడుకి కూడా ఏమీ తెలియదు. విచిత్రం. జ్ఞాపకం, జ్ఞానం లేదు. కొన్నినెలల తరువాత కూడా తన కుమారుడికి కూడా జ్ఞాపకం, జ్ఞానం లేదు. ఇద్దరికి ఒకరిగురించి మరొకరికి తెలియదు. ఏ బాధా లేదు. కుమారునికి అయితే కొన్ని కొన్ని జ్ఞాపకాలు కొంచెంగా వస్తున్నాయని... అమ్మకు ఇంకా జ్ఞాపకం రావడంలేదు. భగవద్గీతలో ఓ దశలో జ్ఞాపకాలు, జ్ఞానం, మరుపు కృష్ణుడు తానే అందరికీ ఇస్తాడు అని చెప్పినట్టు లీలగా గుర్తుంది.

స్ట్రోక్ వల్ల నిద్ర రాదు. తల నొప్పి తీవ్రంగా ఉంటుంది. తల అంతా తిరిగిపోతూ ఉంటున్నది. "ఏంరా బాగుంటున్నావా" అని అడిగితే అవునంటున్నానట. కాని ఎవరు అది, నాతో ఏం చెబుతున్నారని అర్థం కాదు.

అక్కడ భగవద్గీత గురించి టిటిడి టివిలో రోజూ ప్రసంగం వినేవాడిని. భగవద్గీతలో ఓ దశలో జ్ఞాపకాలు, జ్ఞానం, మరుపు కృష్ణుడు తానే అందరికీ ఇస్తాడు అని చెప్పినట్టు లీలగా గుర్తుంది.

## నవ్వించి నేర్పారు, నవ్వించి బతికించారు.

నిదానంగా కొత్తగా పాత సినిమాల ద్వారా జ్ఞాపకాలు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాను. ఆ సినిమాలతో నవ్వుకోగలిగాను. బ్రహ్మానందం, రాజేంద్ర ప్రసాద్, బిత్తిరి సత్తి, వేణుమాధవ్, ధర్మవరపు గార్లు (చాలామంది ఉన్నారు. నేను అందరూ మహానుభావులు హాస్య రచయితలు ఎందరో గురించి చెప్పలేకపోతున్నాను క్షమించండి.) మేలు చేసిన మీ వంటి వారిని ఎప్పుడూ మరిచిపోలేను. నవ్వించి నేర్పారు. నవ్వించి బతికించారు.

## కంటి రెప్పవలె కల్యాణి హర్ష... వాళ్లు

కంటి రెప్పవలె కల్యాణి, హర్ష జాగ్రతగా ఎప్పుడు చూస్తూ ఉంటున్నారు.

ఒక రోజు మధ్యాహ్నం వాన పడుతూ ఉంది. స్ట్రోక్ సమస్య వల్ల వర్షంలో నిలబడాలని, తడిసిపోవాలని హాయిగా ఉంది. మెదడు పైన నీళ్లు చిందుతూ ఉంటే కొత్తగా ఆనందంగా ఉంది. నడిచిపోతున్నాను. దారిలో ఒక మిత్రుడి ఇల్లు నాకు గుర్తొచ్చింది. కాని ఎక్కడికో అని చెప్పలేను. అదెవరూ కూడా తెలియదు. ఇంట్లోకి వెళ్లిపోయాను. అక్కడున్న పత్రిక మేనేజర్ నన్ను గుర్తించాడు. సార్ 'మీరు మాడ భూషి కదూ' అంటూ వారు నన్ను పై అంతస్తునుంచి పిలిచారు. పాత్రికేయుడు బైస దేవదాస్ నన్ను చూసి ఆశ్చర్యపోయాడు. స్ట్రోక్ ఇబ్బందుల ఉందని ఆయనకు తెలియదు. మాట్లాడలేకపోతున్నాను. తెలిసినంత చెప్పడానికి ప్రయత్నం చేసాను. బైస సతీమణి నన్ను చూసి కన్నీరు పెట్టుకున్నారు. లేదమ్మా ఇప్పుడు ఫరవాలేదని అన్నాను. జాగ్రత్తగా కారులో ఇంటికి తీసుకువచ్చారు.

2022న అది ప్రస్తుతం, ఇప్పుడొక చరిత్ర నడుస్తున్నది, కొంత కొంత తెలిసి వస్తున్న విషయాలు. ఇంకా వచ్చిరాని, వచ్చివస్తుండి, రాని విషయాలు. అర్థం కాని అక్షరాలు కొన్ని, పదాలు కొన్ని, మాటలు కొన్ని, వచ్చినవి కొన్ని.

కాళిదాసు, మహాకవి కన్న ముందు తీవ్ర అమాయకుడు. కొమ్మపైన నెక్కి దాన్నే నరికే మేధావిని నేను. కిందపడితే పడిపోనా? నేను కాళిదాసును. నా మిత్రుడు జి. రాధాకృష్ణ చాలా వ్యంగ్యంతో మాటలు కలిపేవాడు. సెకండ్ హాఫ్ లో వచ్చే కాళిదాసుడినట. అంటే అతను మహాఅసాధ్యుడు. కాని నేను ఫస్ట్ హాఫ్ కాళిదాసుగా సగంవత్సరం సాగిపోయింది. కాళిదాసు నాలికపై కాళికాదేవి బీజాక్షరాలు రాస్తుంది కదూ. చదవతాను కదూ, చెప్పగలను కదూ?

## సెప్టెంబర్ 2022 తరువాత

అన్నయ్య ఇంట్లో మా అమ్మగారిని చూడడానికి వెళ్లాలనిపించింది. అమ్మ నాకు కళ్లతో చెబుతున్నారు. మాటలు తెలుసు కాని నేనెవరో తెలియదు. నాకు తెలుసు కాని అన్ని మాటలు చెప్పలేను. తెలియకపోయినా నన్ను ఆప్యాయతతో చూస్తున్నారు. ఆ అమ్మకు ఇతడు తన కన్నకొడుకు అని, ఓ రెండు మూడు నెలల నుంచి అమ్మవలెనే కొడుక్కి కూడా ఏమీ తెలియదు.

కొన్నినెలల తరువాత కూడా తన కుమారుడికి జ్ఞాపకం, జ్ఞానం లేదు. ఇద్దరికి ఒకరిగురించి మరొకరికి తెలియదు. ఏ బాధా లేదు. కుమారునికి అయితే కొన్ని కొన్ని జ్ఞాపకాలు వస్తున్నాయని? అమ్మకు ఇక జ్ఞాపకం రావడంలేదు. ఇప్పుడేవీ తెలియదు. వరమో శాపమో. తనకి తెలియదు. నేను కూడా, మా అమ్మ అన్నట్టు ఆనందంగా నవ్వుతూ ఉన్నాను, ఏదో చెప్పినట్టు, అన్నట్టు.

## మా అమ్మకి పూర్తిగా తెలియక పోయినా, ఆప్యాయతతో చేతి వేళ్లు జొప్పిస్తూ నా తలకి నూనె రాస్తున్నది.

ఓనమాలు ఓం నమః మాకు తెలియదని తెలియదు. నా సైనికాధికారుడి కుమార్తె, (నాకుమార్తె – కూతురు) అంటే నాకు మనవరాలు విష్ణు, అంతకుముందు కరోనా కాలంలో కంప్యూటర్ లో వీడియోల ద్వారా విష్ణు చదువుకున్నది. ఇక్కడికి వచ్చినప్పుడు నాకు ఏ బి సి డి నేర్పేది అప్పుడు స్ట్రోక్ బాధల మధ్యలో చదువు నాకు అభ్యాసం నేర్పింది విష్ణు. 'ఆల్ఫాబెట్ ట్రైన్', ఫోనిక్స్ సాంగ్, ఈ పాఠాలతో పాటు, యూట్యూబ్ ద్వారా 'హనుమాన్ చాలీసా, అయిగిరినందిని' అనే మహిషాసురమర్దని పాటలు నేర్పింది. నాతో పాటు శ్రీకృష్ణుని హిందీ భజన్, 'జేసుదాస్ స్వాగతం కృష్ణా' అనే పాటలు, 'ఓం నమో వేంకటేశ' అని నాలుగేళ్ల విష్ణు మాతో నాతో కలిపి జపమాల తిప్పుతూ చదివేది. తెలుగు రైమ్స్ చదివేది. చదువుల తల్లి చెప్పిన మాటలు ఇవి అప్పుడు రకరకాల చదువులను నాకు అభ్యాసం చేసింది విష్ణు. సైనికాధికారి అల్లుడుగారు పనులెన్నో ఉన్నా ఒకటో క్లాస్ ఇంగ్లీష్ లెక్కలు యూట్యూబ్ ద్వారా నాకు నేర్పే వారు.

## కాలమే నాకు మళ్లీ అక్షరాభ్యాసం చేస్తున్నది.

నా బతుకు జీవనంలో ఆర్నెల్ల కాలం ఆగి పోయింది. అమ్మకు తెలియదు.

మనం లేకపోయినా కాలం ఆగిపోదు కదా. కల్యాణికి కాలం ఆగిపోలేదు. మరిచీ మరవని, చెప్పలేనివి, చెప్పగలిగినవి, చెప్పడానికి ఇంకా కాలం కావాలనడం అన్నీ నాకు తెలియనివి, తెలుస్తున్నవి. ఒక్క క్షణం ఆగిన కాలం మళ్లీ నెమ్మదిగా సాగుతూ నాకు నేర్పుతునది. ఏప్రిల్ నుంచి కాలం ఆగి సాగుతున్నది. కొత్త సంవత్సరం వచ్చింది. కాలం మహానదియై ప్రవహిస్తూ ఉంటుంది. కాలమే నాకు మళ్లీ అక్షరాభ్యాసం చేస్తున్నది.

అమ్మ పుట్టింది నక్షత్రం కృత్తిక, తిథి సప్తమి, సూర్యదశ, భీష్ముడి వలె ఉత్తరాయణ పుణ్యకాలంలో రథసప్తమి నాడు అమ్మ నిండు జీవనం 28 జనవరి 2023 తెల్లవారు జామున సూర్యలోకం ద్వారా పరమపదానికి ప్రశాంతంగా చేరింది. (ఈ కథలో నా పేరు కేశవ్)

# గానసభలో అవార్డుల ప్రదానం



అవార్డు గ్రహితలతో హీరో సుమన్

గానసభలో ఎన్టీఆర్ కళారత్న అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. రామరాజు చారిటబుల్ ట్రస్ట్ పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటుడు సుమన్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అవార్డు గ్రహితలు డాక్టర్ జి. నాగయ్య, చక్కా నారాయణరావు, కుమారి అనీష, సంగెం వెంకటేశ్వర్లు తదితరులను ఘనంగా సత్కరించారు. సినీ దర్శకులు మహేష్ చంద్, కె.మురళీమోహన్ రాజు, పేర్నపాటి శ్రీరామరాజు, వై.చంద్రశేఖర్‌రెడ్డి, దారం కుమారస్వామి, ఎస్. రామచంద్రరావు పాల్గొన్నారు.

## విమల సాహితీ సమితి బహుమతి ప్రదానం

విమల సాహితీ సమితి–పాలపిట్ట సంయుక్తంగా నిర్వహించిన గుర్రం జాషువా స్మారక కవితల పోటీలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవ సభ ఫిబ్రవరి 11న ఉ॥ 10గం॥లకు త్యాగరాయ గానసభ చిక్కడపల్లి, హైదరాబాద్‌లో జరుగుతుంది. ఈ సభలో కొలకలూరి ఇనాక్, నిఖిలేశ్వర్, ఏనుగు నరసింహారెడ్డి, రూప్‌కుమార్ డబ్బీకార్, జివి.రత్నాకర్, కోయి కోటేశ్వరరావు, బిక్కి కృష్ణ, శైలజామిత్ర మొదలయినవారు పాల్గొంటారు. కవులు తమ కవితలని వినిపిస్తారు.

## కవితా సంపుటాలకు ఆహ్వానం

'వెన్నెల సాహితీ పురస్కారం' కోసం 2022లో ప్రచురించిన వచన కవితా సంపుటాలు 4 ప్రతులను ఫిబ్రవరి 28లోపు పంపాల్సిన చిరునామా: కొండి మల్లారెడ్డి, ఇ.నెం.19–61/5/సి. విద్యానగర్, రోడ్ నెం. 3, మిలన్ గార్డెన్ రోడ్, కుశాల్‌నగర్, సిద్దిపేట–502 103. వివరాలకు ఫోన్: 9652199182. సిద్దిపేటలో జరిగే కార్యక్రమంలో పురస్కారం అందజేస్తారు.

## 'కండిషన్స్ అప్లయ్' కథా సంపుటి

పసునూరి రవీందర్ కొత్త కథా సంపుటి 'కండిషన్స్ అప్లయ్' ఆవిష్కరణ సభ ఫిబ్రవరి 10 సా॥ 5 గం॥లకు రవీంద్రభారతి, హైదరాబాద్‌లో జరుగనుంది. సభలో ఘంటా చక్రపాణి, కొలకలూరి ఇనాక్, ఎ.కె.ప్రభాకర్, ఖదీర్‌బాబు, వేణు, ఊడుగుల, పెద్దింటి అశోక్ కుమార్, వేల్దండి శ్రీధర్, అపర్ణ తోట, ఒమ్మి రమేష్‌బాబు, కె.సజయ పాల్గొంటారు. వివరాలకు: 9848799092.

# కథా రచయిత భమిడిపాటి కన్నుమూత



రచయితగా కంటే పౌరుడిగా ఉండటమే ఇష్టమనీ ప్రకటించిన కథకుడు భమిడిపాటి జగన్నాథరావు (89) హఠాత్మరణం చెందారు. సోమవారం ఉదయం స్పృహ తప్పి పడిపోయి చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కొంతకాలంగా ఆయన కోకాపేటలోని పెద్దకూతురు పద్మ వద్ద ఉంటున్నారు. ఆయన స్వస్థలం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అకివీడు. సాహితీ దిగ్గజాలు పాలగుమ్మి పద్మరాజు, దిగుమర్తి సీతారామస్వామిల శిష్యుడైన భమిడిపాటి నాగపూర్‌లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఢిల్లీలోని తెలుగు సమాచార, పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్‌గా, గవర్నర్ ప్రెస్ సెక్రటరీగా వివిధ హోదాల్లో పనిచేశారు భమిడిపాటి. 1959లో కథారచన ప్రారంభించి 'సముద్రం', 'మంటల్లో జాబిల్లి', 'బంతి' కథలతో ప్రత్యేక గుర్తింపును పొందారు. భమిడిపాటి జగన్నాథరావు కథలు, 'మువ్వలు', 'అడుగుజాడలు', కథా సంపుటాలు, 'పరస్పరం', రచనలు పుస్తకాలుగా వచ్చాయి. ఆయన భౌతికకాయానికి కథాసాహితీ నిర్వాహకుడు వాసిరెడ్డి నవీన్, రచయిత రాజారామ్మోహనరావు నామాడీ శ్రీధర్, బమ్మి రమేష్‌బాబు, సాహితీవేత్తలు నివాళులు అర్పించారు. కొత్తగూడ ఇజ్జత్‌నగర్ శ్మశానవాటికలో సోమవారం సాయంత్రం అంత్యక్రియలు ముగిశాయి.



